నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
సోమవారం
25--2-2024
పేజీలు8
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం



రాష్ట్ర ఆహార ప్రయోగశాలను

## జాతికి అంకితం చేసిన ప్రధాని మోడీ

- రూ.4.77కోట్ల సీఎస్ఎస్ నిధులతో ప్రయోగశాల ఏర్పాటు

-జిల్లా కార్యక్రమంలో భాగస్వామ్యమై ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున



**విశాఖపట్నం, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్ :** విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార ప్రయోగశాలను భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆదివారం జాతికి అంకితం చేశారు. స్థానిక పెదవాల్తేరు వద్ద గల ఇ.ఎన్.టి ఆసుపత్రి ప్రాంగణంలోని ప్రాంతీయ ప్రజారోగ్య ప్రయోగశాలలో ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార ప్రయోగ శాల ప్రారంభోత్సవ కార్యక్రమం గుజరాత్ రాష్ట్రంలోని రాజ్ కోట్ నుంచి వర్చువల్ విధానంలో ప్రధాని జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా అనేక కార్యక్రమాల్ని అమలుచేస్తున్నామని అన్నారు. అందులో భాగంగా పలు రాష్ట్రాల్లో పలు కార్యక్రమాలతో పాటు ఇటీవల ఆంధ్ర రాష్ట్రంలోని విశాఖలో ఐఐఎం, నేడు కడప, మంగళగిరి ప్రాంతాల్లో ఎయిమ్స్, విశాఖలో ఆహార ప్రయోగశాల వంటివి ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు.




వర్చువల్ విధానంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున భాగస్వాములై జ్యోతి ప్రజ్వలన చేసి, బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖలోని ప్రాంతీయ ప్రజారోగ్య ప్రయోగశాలలో రూ.4.77 కోట్లతో ఏర్పాటుచేసిన మైక్రో బయోలజీ ల్యాబ్ ను ప్రధాని చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. ఈ ల్యాబ్ రాష్ట్రానికే గుండె లాంటిదని కొనియాడారు. దీంతో విశాఖతో పాటు పలు ముఖ్య పట్టణాల్లో డయేరియా, ఇతర సమస్యలు వచ్చినపుడు ఆహారం, మంచినీటి మిగతా 2లో

## ప్రశాంతంగా ముగిసిన ఎపిపీఎస్సి గ్రూప్ -2 పరీక్షలు

జిల్లాలో 105 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ

జిల్లావ్యాప్తంగా హాజరైన 39,300 అభ్యర్థులు

82.75 శాతంగా హాజరు నమోదు

జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున

2 లో

పర్యాటక రంగ అభివృద్ధితో...

## ఉపాధికి ఊతం

ఆ దిశగా విశాఖలో పలు ప్రాజెక్టులు చేపట్టాం

ఫ్లోటింగ్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలో రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి

పర్యాటకుల భద్రతకు అధిక ప్రాధాన్యం : జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున



**విశాఖపట్నం, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్ :** అత్యంత సుందరీకరణ నగరంగా.. పర్యాటక కేంద్ర బిందువుగా పేరుగాంచిన విశాఖ మహానగరం దేశంలోనే ప్రత్యేకమని, పర్యాటక రంగానికే తలమానికంగా నిలవనుందని రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి అభివర్ణించారు. విశాఖపట్టణం కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు ప్రాజెక్టులు చేపట్టిందని దానిలో భాగంగా యువత ఉపాధికి ఊతమిస్తున్నామని పేర్కొన్నారు. ఆ క్రమంలోనే రుషికొండ, భీమిలి, కైలాసగిరి, ఆర్.కె. బీచ్లో పలు పనులు చేపట్టామని వివరించారు. బీచ్లో వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లోటింగ్ బ్రిడ్జి(నీటిపై తేలియాడే వంతెన)ను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆదివారం ఆయన ప్రారంభించారు. ప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంగా రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె. రాజు, మళ్ల మిగతా 2లో

## టీడీపీలో చల్లారని పొత్తు కుంపట్లు!

చంద్రబాబు ఇంటికి క్యూ కట్టిన నేతలు-చీపురు పల్లి వెళ్లేది లేదన్న గంటా

చోడవరం, మాడుగుల పరిశీలిస్తున్న అధిష్టానం

-ఒకే జిల్లాలో నాలుగు సీట్లు ఇస్తే ఎలా అంటున్న పీలా





**విశాఖపట్నం, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్ :** జనసేనతో టీడీపీ చేసుకున్న పొత్తుల కుంపటి ఇప్పట్లో చల్లారేలా కనిపించడం లేదు. ఉమ్మడి విశాఖ జిల్లాలో జనసేనకు పెద్ద ఎత్తున టీడీపీ సీట్లు కేటాయించడాన్ని తెలుగు తమ్ము ళ్లు జీర్ణించుకో లేకపోతున్నారు. ఎంపీ సీటుతో కలసి ఏకంగా నాలుగు సీట్లు జనసేనకు కేటాయించడాన్ని తెలుగు తమ్ముళ్లు తట్టుకోలేక గరం గరంగా పార్టీ అధిష్టానానికే ఫిర్యాదు చేస్తున్నారు. సీట్లను సరి చేయాలని ఏకంగా అధ్యక్షుడు చంద్రబాబుతోనే చెప్పుకొస్తున్నారు. తాను కోరిన సీటు ఎక్కడైనా ఇస్తారనే ధీమాతో ఉన్న మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అధిష్టానం చిన్నచూపుతో ఆవేదన చెందిన ఆయన ఆదివారం చంద్రబాబు నివాసానికి వెళ్లారు. చీపురుపల్లి నుండే పోటీ చేయాలని టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నేరుగా కోరినా భీమిలీ నుండి పోటీకి అవకాశం ఇవ్వాలని కోరారు. అయితే అందుకు ప్రత్యామ్నాయంగా మాడుగుల, చోడవరం సెగ్మెంట్ లో పోటీ చేయించేలా హై కమాండ్ పరిశీలిస్తోంది. భీమిలీ నియోజకవర్గం జనసేన కు కేటాయించడంతో అక్కడ నుండి టిడిపి పోటీ చేసే అవకాశం లేనట్లు తెలుస్తోంది. దీంతో గంటా చూపు ఇప్పుడు ఉమ్మడి జిల్లాలోని గ్రామీణ సెగ్మెంట్‌లపై పడింది. ఇప్పుడు వాటికి కూడా డిమాండ్ అసాధారణంగా పెరిగిపోతుండడంతో చంద్రబాబు నివాసంలో క్యూ కట్టిన నేతలు తమ తమ అభ్యర్థిత్వాలను పరిశీలించాలని కోరే నేతలు భారీగా పెరిగారు. మరో పక్క అనకాపల్లి సీటు పొత్తులో పోగొట్టుకున్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యన్నారాయణ కూడా చంద్రబాబును కలిసారు. ఒక పార్లమెంట్ పరిధిలో నాలుగు సీట్లు మిత్ర పక్షానికి ఇస్తే తమ పార్టీని నమ్ముకున్న వారి పరిస్థితి ఏంటని అడిగారు. ఎంత పొత్తు ధర్మం అయితే మాత్రం ఒకే చోట నుంచి మిత్ర పక్షానికి అన్ని సీట్లు కేటాయించడంపై మండిపడ్డారు. పొత్తు ధర్మం అంటే కుదరదని కుండబద్దలు కొట్టినట్టు తెలిసింది. అనకాపల్లి, పెందుర్తి, భీమిలి, ఎలమంచిలితో పాటు అనకాపల్లి ఎంపీ సీటు కూడా జనసేనకు ఇవ్వడాన్ని టీడీపీ నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. టీడీపీ నుంచి చోటా మోటా నేతలంతా జనసేనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఆ పార్టీకి అంత ప్రాధాన్యత ఇవ్వడాన్ని తప్పుబడుతున్నారు.

## అష్ట దిగ్బంధంలో లోకం

-వరుస సమావేశాలతో లోకం మాధవిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న టీడీపీ నేతలు

సహకారం పై ససేమేరా అంటున్న తెలుగుదేశం కేడర్



**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్ :** విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లోకం మాధవిని నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు అష్ట దిగ్బంధం లో నెడుతున్నారు.నెల్లిమర్ల నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన పొత్తు లో జనసేన నియోజకవర్గ ఇంచార్జి లోకం మాధవికి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ టిక్కెట్ కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. దింతో నెల్లిమర్ల నియోజకవర్గంలో అసమ్మతి సెగలు అంటుకున్నాయి. రాష్ట్ర స్థాయిలో తెలుగుదేశం జనసేన పార్టీలు సమన్వయంతో ముందుకు వెళ్లినప్పటికి నెల్లిమర్ల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కర్రోతు బంగార్రాజు, జనసేన పార్టీ ఇంచార్జి లోకం మాధవిలు ఎవరికివారు విడివిడిగా కార్యక్రమాలు నిర్వహించేవారు.నెల్లిమర్ల నియోజకవర్గంలో బీసీ లు అధికంగా ఉన్నారు.దింతో తెలుగుదేశం, జనసేన పార్టీల పొత్తులో భాగంగా తెలుగుదేశం పార్టీ నెల్లిమర్ల ఇంచార్జి కర్రోతు బంగార్రాజు కు టిక్కెట్ వస్తుందని ఆశించారు.అయితే శనివారం ప్రకటించిన జాబితాలో నెల్లిమర్ల నియోజకవర్గం ను మైనార్టీ ఓట్లు ఉన్న ఓసి సామాజిక వర్గం కు చెందిన లోకం మాధవికి ఎమ్మెల్యే టిక్కెట్ ప్రకటించారు.దింతో నెల్లిమర్ల నియోజకవర్గంకు చెందిన తెలుగుదేశం పార్టీ అగ్ర నాయకులు నియోజకవర్గంలో ఉన్న సర్పంచ్ లు, ఎం.పి.టి.సి.లు మాజీ ఎం.పి.పి.లు, జెడ్.పి.టి.సిలు మాజీ ఎం.పి.టి.సి.లు, సర్పంచ్ లతో శనివారం విజయనగరం లో సమావేశం నిర్వహించారు.ఆదివారం మండలాల వారీగా సమావేశాలు నిర్వహించినట్లు సమాచారం.నెల్లిమర్ల మండలంలో సువ్వాడ రవిశంకర్, కడగల ఆనందకుమార్ ఆధ్వర్యంలో మండల నాయకులతో ప్రత్యేక సమావేశం జరిగినట్లు తెలుస్తోంది .డెంకాడ మండలంలో మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్ ఆధ్వర్యంలో డెంకాడ మండలం చెందిన నాయకులు కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు సమాచారం. భోగాపురం మండలంలో నియోజకవర్గ ఇన్చార్జి బంగార్రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు తెలుస్తోంది. పూసపాటి రేగ మండలంలోని పలు నాయకులు కార్యకర్తలు ప్రత్యేక సమావేశం ఏర్పాటు జరిగినట్లు సమాచారం. అయితే ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు లోకం మాధవికి ఎట్టి పరిస్థితిలో సహకారం అందించేందుకు ససేమిరా అంటున్నట్లు సమాచారం.నెల్లిమర్ల నియోజకవర్గంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరపున నియోజకవర్గ ఇంచార్జి గా ఉన్న కర్రోతు బంగార్రాజు నాయకులకు ఆర్థికంగా అండగా నిలిచారు. నియోజకవర్గంలో బలమైన తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన కర్రోతు బంగార్రాజు అయితే గెలుపు నల్లేరు మీద నడకగా మిగతా 2లో

## వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాలి

టీడీపీ, జనసేన సమిష్టి కృషితో విజయం తథ్యం

- జనసేన, టీడీపీ పార్టీల ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ

అనకాపల్లి నూకాంబిక అమ్మవారికి, రాజుపాలెం సూర్యనారాయణ స్వామికి ప్రత్యేక పూజలు



**అనకాపల్లి, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో టీడీపీ, జనసేన సమిష్టి కృషితో పని చేసి వచ్చే ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని కాపాడి వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడటమే ధ్యేయంగా పని చేస్తామని జనసేన, టీడీపీ పార్టీల ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ అన్నారు. ఆదివారం ఉదయం రాజుపాలెం శ్రీసూర్యనారాయణ స్వామివారిని, ఉత్తరాంధ్ర ఇలవెల్పు శ్రీనూకాంబిక అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా సూర్యనారాయణ స్వామిని దర్శించిన అనంతరం ఆలయం నుంచి నూకాంబిక ఆలయం వరకు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరుచూరి భాస్కరరావుతో ఇప్పటికే మాట్లాడటం జరిగిందని, వారితో సమన్వయం చేసుకొని ఎన్నికల ప్రచారం రంగంలోకి అడుగుపెడతామన్నారు. పొత్తులో భాగంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి శనివారం కొన్ని సీట్లను ప్రకటించడం జరిగిందని, అందులో భాగంగా తనకు అనకాపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీటును కేటాయించడం జరిగిందన్నారు. టీడీపీ, జనసేన పార్టీలు తీసుకున్న నిర్ణయానికి నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి పని చేసి విజయానికి కృషి చేస్తారని ఆశిస్తున్నానన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీశ్వరరావుతో ఇప్పటికే తాను మాట్లాడటం జరిగిందని, త్వరలో అందరితో సమావేశాలు నిర్వహించి. ప్రజల్లోకి వెళతామని ఆయన తెలిపారు. తాను ఎమ్మెల్యే, ఎంపి సీటు కావాలని కోరలేదని, పార్టీ ఏ నిర్ణయం తీసుకుంటే నిర్ణయానికి కట్టుబడి ఉంటానని గతంలో చెప్పడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని గద్దెదించడం వల్ల ఈ రాష్ట్రానికి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, సుజల స్రవంతి వంటి కార్యక్రమాలన్నింటిని చేసుకునే వీలుంటుందని, వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలందరూ తనను ఆశీర్వదించాలని కొణతాల కోరారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి పరుచూరి భాస్కరరావుతో కలిసి స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పరుచూరి మాట్లాడుతూ అనకాపల్లి ఎమ్మెల్యే సీటు జనసేన పార్టీ కు కేటాయించడంతో అనకాపల్లిలో జనసేన బలం నిరూపణ అయ్యిందని అన్నారు. అధిష్టానం ప్రకటించిన విధంగా కొణతాల విజయానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు, వీర మహిళలు, మండల పార్టీ నాయకులు, కొణతాల అభిమానులు తదితరులు పాల్గొన్నార

ఆసరా నాలుగో విడత

## సంబరాలు విజయవంతం

- వెలుగు సిబ్బందికి అభినందనలు

- మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



## నన్ను చంపుతామంటున్నారు

విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడికి

ఇంటర్నేషనల్ కాల్స్-ఎంవీపీ పోలీసులకు ఫిర్యాదు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్ :** తనను చంపుతామని, దుర్భాషలాడుతూ రంజన్ అనే వ్యక్తి నుంచి విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు విశాఖ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శనివారం రాత్రి 8.30గంటల తర్వాత తనకు o65138 19922, 8981911614, 7286519973 నంబర్ల నుంచి అసభ్యకరమైన భాషతో తనను దూషించారని ఆదివారం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు ఎంవీపీ పోలీసులకు ఫిర్యాదు మిగతా 2లో

## రాబోయే రోజుల్లో విశాఖ నుంచే పరిపాలన

వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి



**విశాఖపట్నం, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్ :** విశాఖ నగరం చాలా ప్రశాంతమైన నగరమని వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బా రెడ్డి అన్నారు. విశాఖలో ఆదివారం ఉదయం ఆయన ఫ్లోటింగ్ బ్రిడ్జిని సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ ఫ్లోటింగ్ బ్రిడ్జి వల్ల పర్యాటకుల సంఖ్య పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పలు బీచ్‌ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేసిందని, విశాఖపట్నం చాలా ప్రశాంతమైన నగరం అన్నారు. రాబోయే రోజుల్లో విశాఖ పరిపాలన రాజధానిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభిస్తారన్నారు. విశాఖ నుంచి ప్రభుత్వం నడుస్తుందని, పర్యాటక అభివృద్ధికి ఫ్లోటింగ్ బ్రిడ్జి నిర్మాణమే మిగతా 2లో

## అభివృద్ధి సంక్షేమాన్ని చూసి వైసీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలి

రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ

**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 25,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స నారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పిలుపునిచ్చారు. ఈరోజు రింగ్ రోడ్డు ప్రాంతంలో నిర్వహించిన సీనియర్ సిటిజన్స్ ఆత్మీయ సమ్మేళనానికి అనూహ్య స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన వయోవృద్ధులను ఉద్దేశించి మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు తమ పాలన లో మంచి జరిగిందని అభిప్రాయం ఉన్నట్లయితే ఓటు వేసి వైసిపి ప్రభుత్వాన్ని మరల పాలించే విధంగా అధికారాన్ని ఇవ్వాలని ప్రజలను కోరారు. అదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభిమతమని కూడా అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు జగన్మోహన్ రెడ్డి అండగా నిలిచి సంక్షేమ పాలనకు పూర్తి నిర్వచనాన్ని అందించారన్నారు. ఎన్నడూ లేని విధంగా విద్యా వికాసానికై 73 వేల కోట్ల రూపాయలు వెచ్చించి అనేక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ప్రపంచ స్థాయిలో నిలదొక్కుకొని తెలుగువాడు గర్వంగా అందలాలు ఎక్కాలన్నది



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని అన్నారు. ప్రపంచ స్థాయి పోటీ తత్వంలో విజేతలుగా నిలవాలంటే ఇంగ్లీష్ మీడియం తప్పనిసరి అని గ్రహించి ప్రతిపక్షాలు అడ్డు తగులుతున్నా ఆంగ్ల మాధ్యమ విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే మిగతా 2లో

కలెక్టర్ సారూ స్పందించరూ..

## కొండలను మాయం చేస్తున్న గ్రావెల్ మాఫియా

కండచరియలు విరిగిపడి నుజ్జు నుజ్జు అయిన జేసీబీ.

ఎవరిది ఈ పాపం. అనుబంధ శాఖల అధికారులు...! స్పందించరా?

**అనకాపల్లి, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:** అనకాపల్లి మండలంలోని గ్రావెల్ మాఫియా అధికార పార్టీ నాయ కుల అండదండలతో విర్రవీగుతొంది. రేయింబవళ్లు అక్ర మార్జనే ధ్యేయంగా కొండలను పిండి చేసి ఇష్టానుసారం అమ్మేసుకుంటున్నారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న మారేడుపూడి గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 357 లో గల అనధికార క్వారీలలో ఎటువంటి మైనింగ్ అనుమతులు లేకుండా కొంతమంది అక్రమార్కులు అండదండలతో అక్రమంగా బుల్డోజర్లతో కొండను లూటీ చేసి రాయి, గ్రావెల్ దొడ్డిదారిన తరలించడం జరుగుతూనే ఉంది. ఇందులో భాగంగా అక్రమంగా తవ్వుతున్న బుల్డోజర్ పై కొండ చరియలు విరిగి పడ్డాయి. ఇంత జరిగినప్పటికీ కూడా అక్రమంగా క్వారీ నడిపిస్తున్న నిర్వాహకులు దీని వెనకున్న నాయకులు గుట్టు చప్పుడు కాకుండా దాచిపెట్టడంతో స్థానిక ప్రజల్లో ఇది పెద్ద చర్చనీయాంశంగా మారింది. దీనిపైన స్థానిక కలెక్టర్, మైనింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారని, జిల్లా కలెక్టర్ అక్రమ గ్రావెల్ మాఫియా పై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు



# పర్యాటక రంగ అభివృద్ధితో...ఉపాధికి ఊతం

(మొదటి పేజీ తరువాయి)

విజయప్రసాద్, వీఎంఆర్డీఏ కార్యదర్శి డి. కీర్తి తదితరులు కాసేపు ఫ్లోటింగ్ బ్రిడ్జిపై నడిచి పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి చేపట్టిన చర్యలను వివరించారు. విశాఖపట్టణాన్ని పరిపాలనా రాజధానిగా భావించిన రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునేలా సాగరతీరంలో సుమారు 25 కి.మి. మేర పలు ప్రాజెక్టులను చేపట్టామని, దానిలో భాగంగానే సుమారు రూ.1.60 కోట్ల వ్యయంతో ఫ్లోటింగ్ బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకొచ్చామని గుర్తు చేశారు. కైలాసగిరి వద్ద రూ.5 కోట్లతో స్కై బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదించామని, అది కూడా త్వరలోనే అందుబాటులోకి వస్తుందని వెల్లడించారు. గత రెండున్నరేళ్లలో విశాఖకు వచ్చే పర్యాటకుల సంఖ్య విపరీతంగా పెరగటమే రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి పెద్దపీట వేసిందనడానికి నిదర్శనమని వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ప్రజల సౌకర్యార్థం పీపీపీ మోడ్లో పలు ప్రాజెక్టులు చేపట్టామని, దీనివల్ల ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి పెరుగుతుందని పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలోనే కాకుండా యావత్తు దేశంలోనే విశాఖపట్టణం పర్యాటక రంగానికి ఓ తలమానికం కానుందని జోష్యం చెప్పారు.

పర్యాటకుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం : జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున మాట్లాడుతూ పర్యాటకులను విశేషంగా ఆకట్టుకోవటంతో పాటు, వారి భద్రతకు కూడా అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. ఫ్లోటింగ్ బ్రిడ్జి నిర్వహణను పర్యవేక్షించేందుకు గాను వీఎంఆర్డీఏ నుంచి ఒక అధికారి ఉంటారని వెల్లడించారు. పర్యాటకులు వంతెనపై వెళ్లినప్పుడు వారి గూండా నిత్యం అటూ ఇటూ రెండు బోట్లు సంచరిస్తాయని, గజ ఈతగాళు ఉంటారని తెలిపారు. పర్యాటకులు బ్రిడ్జిపైకి వెళ్లే క్రమంలో వారికి అవగాహన కల్పించేలా, అప్రమత్తం చేసేలా ప్రత్యేక సిబ్బందిని నిత్యం అందుబాటులో ఉంచేలా నిర్వాహకులకు మార్గదర్శకాలు జారీ చేశామని వివరించారు. పర్యాటకుల భద్రతకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని, అన్ని విభాగాల నుంచి అనుమతులు వచ్చాయని జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు. అనంతరం నిర్వాహకులతో మాట్లాడిన కలెక్టర్ నిర్వహణపరమైన లోపాలు తలెత్తకుండా జాగ్రత్తగా ఉండాలని, నిబంధనలు అతిక్రమించి వ్యవహరించరాదని, ఒక్క సారి 15 మందికి మించి పంపించవద్దని సూచించారు. పర్యాటకులకు తప్పకుండా లైఫ్ జాకెట్లు ధరించాలని చెప్పారు. తుఫాన్లు, అధిక అలలు వచ్చే అమావాస్య, పౌర్ణమి వంటి రోజుల్లో బ్రిడ్జిని నిర్వహించవద్దని హెచ్చరించారు. ఉదయం 8.00 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు మాత్రమే ఆపరేషన్స్ ఉండాలని సూచించారు. మెయింటెనెన్స్, అధికారుల తనిఖీకి సంబంధించి ప్రత్యేక రిజస్టర్లు, సీసీ కెమెరాలు పెట్టాలని చెప్పారు. కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ డా.ఎ. రవిశంకర్, జీవీఎంసీ కమిషనర్ సీయం సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, వీఎంఆర్డీఏ జాయింట్ కమిషనర్ రవీంద్ర, కార్యదర్శి డి.కీర్తి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు చీరలు పంపిణ



భీమునిపట్నం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ : వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మరియు ఆంధ్ర రాష్ట్ర శిష్ట కరణ సంఘం మహిళా అధ్యక్షురాలు శ్రీమతి, డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ జన్మదిన శుభ సందర్భంగా శాంతి ఆశ్రమంలో దం అండ్ డఫ్ బాలలకు పుస్తకాలు భోజనం ఏర్పాటు చేసి స్నాక్స్ పంపిణీ చేశారు, భీమిలీ జోన్ జీవిఎంసి 2వ వార్డ్ స్థానిక మహిళలకు,వృద్దులకు చీరలు పంపిణీ చేశారు.... ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట శిష్ట కరణ కార్పొరేషన్ చైర్మన్ అనూషా పట్నాయక్ విచ్చేసి బీసీ మహిళ అయిన డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ గారు సేవలు గుర్తించి విశాఖ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసిన ముఖ్యమంత్రి వర్యులు జగనన్నకు, రాజ్యసభ సభ్యులు సుబ్బారెడ్డి గారికి, స్థానిక శాసన సభ్యులు శ్రీ అవంతి శ్రీనివాసరావు గారికి హర్షం వ్యక్తం కృత్ఞతలు తెలియజేశారు...ఈ కార్యక్రమం లో కోలా చంద్రశేఖర్ గారు,జీవిఎంసీ 2వ వార్డ్ అధ్యక్షులు చిల్ల భాస్కర్ రెడ్డి గారు,పద్మనాభం అధ్యక్షులు కోరాడ లక్షణరావు గారు,బింగి హరి కిరణ్ రెడ్డి,చిప్పాడ వెంకటేష్, శివ ఆంజనేయ రెడ్డి, గాడు తాతినాయుడు తెడ్లాపు అప్పలరాజు, కంచుబోయిన వెంకటరావు, నాగిరెడ్డి,దుర్రి రావయమ్మ, శిష్ట కరణ సంఘం పెద్దలు,ఆర్పీలు, వాలంటీర్స్ మరియు మహిళలు పాల్గొన్నారు....

## రాష్ట్ర ఆహార ప్రయోగశాలను జాతికి అంకితం చేసిన ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

నమూనాలను సేకరించి, ఎక్కువ సంఖ్యలో పరీక్షలు జరిపేందుకు ఇక్కడ వసతులను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని వివరించారు. దీని ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరిపి, తక్కువ సమయంలో ఈ ప్రయోగశాలను పూర్తిచేసుకున్నామని తెలిపారు. త్వరలో 80 మంది సిబ్బందిని ఈ ప్రయోగశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేయబోతుందని అన్నారు. విశాఖలో మైక్రో బయోలజీ ల్యాబ్ ఇచ్చినందుకు, దీనికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేసినందుకు భారత ప్రధానమంత్రికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐపిఎం డైరెక్టర్ పూర్ణచంద్రరావు, ఎన్. హెచ్. ఎం డిడి గణపతి రావు,ఏపీఎంఎస్ఐడిసి ఈఈ డి. అచ్చెంనాయుడు, ఫుడ్ కంట్రోల్ ఆఫీసర్ నంద, డి ఎం హెచ్ ఓ డా. పి. జగదేశ్వరరావు, ఇతర అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా నాలుగో విడత సంబరాలు విజయవంతం

నరసన్నపేట ఫిబ్రవరి 25 (మేజర్ న్యూస్ ): నరసన్నపేట నియోజకవర్గంలో నిర్వహించిన ఆసరా నాలుగో విడత సంబరాలు విజయవంతంగా నిర్వహించిన వెలుగు సిబ్బందికి, మహిళా సమైక్యలకు, డ్రోక్రా మహిళలకు ధన్యవాదాలు తెలిపిన మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్.నరసన్నపేట పట్టణం పంచాయతీ కళ్యాణ మంటపంలో ఆదివారం ఉదయం వైయస్సార్ ఆసరా 4వ విడత సంబరాలు కార్యక్రమం విజయవంతం చేసిన వెలుగు సిబ్బందికి అభినందన కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట శాసనసభ్యులు, ధర్మాన కృష్ణదాస్ ,రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్ నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు ఎంపీపీలు ఆరంగి మురళీధర్, వాన గోపి, ముద్దాడ బైరాగి నాయుడు,, జెడ్పీటీసీ చింతు రామారావు, సుడా చైర్మన్ కోరాడ చంద్రభూషణ గుప్త, పొందర కార్పొరేషన్ చైర్మన్ రాజాపు అప్పన్న, పిఏసిఎస్ అధ్యక్షులు పొన్నాన దాలినాయుడు, మేజర్ పంచాయతీ సర్పంచ్ బురెల్ల శంకర్, మండల యువజన విభాగం అధ్యక్షుడు పాగోటి గోవిందరావు పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు బుద్దల రాజశేఖర్ తోపాటు వెలుగు అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో రెల్లి వీధిలో రచ్చబండ



భీమునిపట్నం,ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్నటువంటి బస్తీ సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా భీమిలి నియోజకవర్గం మూడో డివిజన్ భీమిలి రెల్లి వీధిలో రచ్చబండ నిర్వహించి ప్రజాసమస్యలను తెలుసుకోవడం జరిగింది.జిల్లా దళిత మోర్చ అధ్యక్షులు రాకేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కార్యదర్శి వై సత్య కుమార్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని రెల్లి వీధిలో వున్న అంబేత్కర్ విగ్రహానికి పూలమాల వేసి , భీమిలి రెల్లివీధిలో ఇంటింటికి వెళ్ళి వారియొక్క సమస్యలను అడిగి తెలుసుకొని మరియమ్మ అనే మహిళా ఇంటిలో ప్రధానమంత్రి గారు మనసులో మాట (మన్ కీ బాత్) కార్యక్రమాన్ని వీక్షించి ఆమెతో మాట్లాడి ఇంటి స్థితిగతులను తెలుసుకున్నారు, వారింట్లో మంచినీళ్ళు తాగి అనంతరం వారితో పాటు నియోజకవర్గం కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని స్థానికంగా ఉన్నటువంటి సమస్యలపై చర్చించి దళితులు పట్ల ప్రధానమంత్రి మోదీ గారికి ఉన్నటువంటి అంకిత బావాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్ర మోహన్, జిల్లా సంయోజక్ రాంమోహన్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు దిలీప్ వర్మ, దామోదర రావు, దళిత మోర్చ రాష్ట్ర కార్యదర్శి కోడూరు సంజీవ్ రావు, మూడో డివిజన్ అధ్యక్షులు శ్రీమతి కంటుభుక్త సునీత, భీమిలి నాయకులు వాసుపల్లి శ్రీహరి, ఉప్పాడ అప్పారావు, ధోని నాగరాజు, జామి శ్రీనివాసరావు, బాబి, ఎండా అప్పారావు, గొట్టుపల్లి అప్పారావు, గనివాడ పార్వతి, రేఖ కరుణా రావు, చెన్నా రాము తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమాన్ని చూసి వైసీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలి

(మొదటి పేజీ తరువాయి)

దక్కుతుందన్నారు. గతంలో పోల్చి చూసుకున్నట్లయితే ప్రస్తుతం పాఠశాలల్లో డ్రాప్ ఔట్స్ లేకపోవడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న విద్యా విధానాలే కారణమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆసుపత్రులలో విధిగా వైద్యులు ఉండే విధంగా చూసిన ఘనత కూడా జగన్మోహన్ రెడ్డి దేనని అన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలను జిల్లా కేంద్రానికి తెప్పించగలిగామన్నారు. యూనివర్సిటీని ఏర్పాటు చేశామని, భోగాపురం ఎయిర్ పోర్టును త్వరితగతిన నిర్మిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంతో రైతన్న సంతోషంగా ఉన్నాడన్నారు. వ్యాపారాలు నాటికన్నా ప్రస్తుతం అభివృద్ధి దిశగా ఉన్నాయన్న సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచిన ప్రభుత్వానికి మరోసారి అండగా నిలిచి అధికారం అందివ్వాలని కోరారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచి మరోసారి తమ ఆశీర్వాదాలను అందించాలని సీనియర్ సిటిజన్స్ ను ఉద్దేశించి కోరారు. 2019లో ఇటువంటి సమావేశం నిర్వహించడం ద్వారానే వయోవృద్ధులు తనకు అండగా నిలిచి గెలిపించాలని గుర్తు చేశారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ఐదేళ్లలో సద్వినియోగం చేసుకున్నామన్న సంతోషం ఉందన్నారు. నిత్యం ప్రజాసేవకే ప్రాధాన్యత ఇస్తూ నగర అభివృద్ధికి కృషి చేసామన్నారు. దాని ఫలితంగానే ప్రస్తుతం నగరంలో సుందరీకరణ స్పష్టంగా కనబడుతుందన్నారు. 2019 నాటికి నగరంలో తాగునీటికీ అనేక ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొనే వారని అటువంటి పరిస్థితి నుండి రోజు విడిచి రోజు తాగునీటి పంపిణీ చేసే విధంగా కృషి చేసామని తద్వారా ప్రస్తుతం దాహార్తి కేకలు వినిపించడం లేదని అన్నారు. నగరంలో 11 వాటర్ ట్యాంకులు నిర్మించి తద్వారా ప్రజలకు నీటి సౌకర్యాన్ని కల్పించామన్నారు. కరోనా కష్ట కాలంలో ప్రజలకు ధైర్యాన్ని ఇచ్చి బాసటగా నిలిచామన్నారు. తెలుగుదేశం నాయకులు తమ బంగ్లాకు తాళాలు వేస్తే, బాధ్యత గల వ్యక్తులుగా తాము మాత్రం గేట్లు తెరిచి ప్రజలకు అందుబాటులో ఉంటూ కరోనా సమయంలో సేవలు అందించామని గుర్తు చేశారు. దాని ఫలితంగానే నగరంలో జరిగిన ఎన్నికలలో 48 స్థానాలు గెలుచుకోగలిగామని గుర్తు చేశారు.

ప్రజలందరి ఆదరాభిమానాలే తన బలమని అన్నారు. దేశంలోనే అవినీతి రహిత పాలన రాష్ట్రంలో ప్రజలకు అందుతుందన్నారు. మరోసారి ప్రజలు శాసనసభ్యుడిగా తనకు అవకాశం ఇచ్చినట్లయితే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతానని మాట ఇచ్చారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అవకాశం తోనే నగరంలో అభివృద్ధి సాధ్యమైందన్నారు. ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివని అన్నారు.నగరం ప్రశాంతంగా ఉందంటే దాని అర్థం ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుతున్నాయని గ్రహించాలన్నారు. బాధ్యతలను విస్మరించ కుండా నిత్యం ప్రజా సేవలోనే పునరంకితమయ్యామని పునరుద్ఘాటించారు. ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చాలన్నదే ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉద్దేశమని చెప్పారు. పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ తాగునీరు, సాగునీరు మెరుగుపరిచిన ఘనత తమ ప్రభుత్వాన్ని దేనిని అన్నారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి ప్రశంసనీయమైనదని చెప్పారు. గతంలో ఎన్నడూ ఇంత అభివృద్ధి చూడలేదని అన్నారు. తమ హయములు 9 అండర్ ఫుడ్ ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేసామ న్నారు. 4 కోట్ల రూపాయలతో వికలాంగులకు వీల్ చైర్లు అందించామన్నారు. సమావేశంలో పలువురు సీనియర్ సిటిజన్లు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా రంజక పాలన సాగిస్తున్నారన్నారు. నవరత్నాలను మేనిఫెస్టోలో పొందుపరిచి శతశాతం అమలు చేసిన జగన్మోహన్ రెడ్డికి తమ ఆశీర్వాదాలను అందిస్తామన్నారు. విద్యా, వైద్యానికి ఆయన అందిస్తున్న ప్రాధాన్యత గొప్పదని కొనియాడారు. ఈ సమావేశంలో శాసనమండలి సభ్యులు సురేష్ బాబు, నగర మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి,పెద్దింటి అప్పారావు, ఎన్జీవో నాయకులు, సీనియర్ రైతులు, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా ముగిసిన ఎపిపీఎస్సి గ్రూప్ -2 పరీక్షలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 25 : జిల్లాలో ఆదివారం జరిగిన ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సి) గ్రూప్ – 2 పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 105 పరీక్షా కేంద్రాలలో ఏపిపిఎస్సి గ్రూప్ – 2 పరీక్ష జరిగిందని అన్నారు.ఈ పరీక్షకు 47,491 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకున్నారని, ఇందులో 39,300 మంది అభ్యర్థులు హాజరు కాగా, 8,191 మంది గైర్హజరైనట్లు తెలిపారు. 82.75 శాతంగా హాజరు నమోదైనట్లు వివరించారు. జిల్లా యంత్రాంగం, అధికార యంత్రాంగం చేపట్టిన ముందస్తు చర్యలతో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## అష్ట దిగ్బంధంలో లోకం

(మొదటి పేజీ తరువాయి)

సాగే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.మైనారిటీ సామాజిక వర్గానికి చెందిన లోకం మాధవికి టిక్కెట్ కేటాయించడంతో ప్రత్యర్థి పార్టీ విజయానికి సులువుగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు.నెల్లిమర్ల నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీకి చెందిన అగ్రనేతలు,నాయకులు, కార్యకర్తలతో వరుస సమావేశాలు నిర్వహించడంతో లోకం మాదవికి ఉక్కిరిబిక్కిరిగా చేసినట్లు అవుతోంది.నెల్లిమర్లనియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు లోకం మాదవికి సహకారం అందించినందుకు ససేమిరా అంటున్నారు.నెల్లిమర్ల ఎమ్మెల్యే టిక్కెట్ ను జనసేన పార్టీకి కేటాయించడం పట్ల నియోజకవర్గ ఇంచార్జి కర్రోతు బంగార్రాజు ఆగ్రహం తో ఉన్నారు.అధిష్టానం కలుగ జేసుకుని కర్రోతు బంగార్రాజు లోకం మాధవి కి మధ్య సయోధ్య కుదుర్చుతారా లేదా అన్నది వేచి చూడాలి

## యాదవ సంక్షేమ భవన నిర్మాణానికి శంకుస్థాపన

### చేసిన రాష్ట్ర పౌర శాఖ మాత్యులు

### కారుమూరి నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి

విశాఖపట్నం ఫిబ్రవరి 25:-యాదవ ల సంక్షేమమే వైయస్సార్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పౌర శాఖ మాత్యులు కారుమూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం అయిన జీవీఎంసీ రెండో జోన్ పరిధిలో ఎండాడ దిశా పోలీస్ స్టేషన్ పక్కన రాష్ట్ర ప్రభుత్వం యాదవుల సంక్షేమ భవన నిర్మాణం కొరకు అర ఎకరం భూమిని కేటాయించిన సందర్భంగా ఆ స్థలంలో యాదవుల సంక్షేమ భవనం నిర్మించేందుకు విశాఖ ఉమ్మడి జిల్లా సమన్వయకర్త మరియు రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, రాష్ట్ర మాజీ మంత్రివర్యులు అనిల్ కుమార్ యాదవ్, పార్లమెంటు సభ్యులు ఎంవివి సత్యనారాయణ, శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్ కుమార్, ముత్తం శెట్టి శ్రీనివాసరావు, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు కోల గురువులు, సమన్వయకర్తలు కేకే రాజు, ఉరుకూటి చందు, వైఎస్ఆర్సిపి నాయకులు పల్లా చిన్న తల్లి తదితరులతో కలిసి శంకుస్థాపన చేశారుఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో యాదవుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని, యాదవుల కొరకు ప్రత్యేకంగా 50 సెంట్లు భూమిని వారి సంక్షేమ భవనం కొరకు కేటాయించినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తూ నేడు ఆ భూములో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం శుభ పరిమాణమని అన్నారు. యాదవుల సంక్షేమానికి పెద్దపీట వేసిన రాష్ట్ర




ముఖ్యమంత్రికి రానున్న ఎన్నికలలో యాదవ కులస్తులంతా ఏకమై వైయస్సార్ ప్రభుత్వ గెలుపుకి కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మొల్లి అప్పారావు పళ్ల దుర్గ, మువ్వల సురేష్, పలువురు వైయస్సార్ సిపి యాదవ కార్పొరేటర్లు, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్



విశాఖ ఏఆర్ హెచ్‌సీ భూరి విరాళం

.దేవాలయాల నిర్మాణానికి రూ.1లక్ష అందజేత

సబ్బవరం, న్యూస్‌లీడర్, ఫిబ్రవరి 25: రెండు ఆలయాల పునర్‌నిర్మాణానికి విశాఖ పోలీస్ శాఖలోని ఆర్మ్‌డ్ రిజర్వు హెడ్ కానిస్టేబుల్ బోర ఎర్రయ్య భూరి విరాళాల్ని అందజేశారు. సబ్బవరం మండలం గుల్లేపల్లిలోని రామాలయ ఆలయ పునర్‌నిర్మాణానికి ఎర్రయ్య సతీమణి దివంగత కాంచన జ్ఞాపకార్థం రూ.50వేల చెక్కును అక్కడి ఎంపీపీ బోకం రామునాయుడు, పూజారి సమక్షంలో అందజేశారు. అదే విధంగా మల్లునాయుడుపాలెంలోని రావాలమ్మ తల్లి ఆలయ పునర్‌నిర్మాణం నిమిత్తం కూడా మరో రూ.50వేలను సర్పంచ్ బోని నాయుడు సమక్షంలో ఆదివారం అందజేశారు. ఎర్రయ్య దాతృత్వాన్ని ఆయా గ్రామాల వాసులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.విశాఖపట్నం,

## నన్ను చంపుతామంటున్నారు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. నీ అంతు చూస్తామని ఆ నంబర్ల నుంచి తనకు ఫోన్ కాల్స్ వచ్చాయని ఆయన పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. తనను బెదిరించిన వారి ఆచూకీ కనుగొని, న్యాయం చేయాలని, తనకు రక్షణ కల్పించాలని పోలీసుల్ని కోరారు.

## రాబోయే రోజుల్లో విశాఖ నుంచే పరిపాలన

(మొదటి పేజీ తరువాయి)

ఉదాహరణ అన్నారు. విశాఖ బీచ్‌లో కోటి అరవై లక్షల రూపాయలతో ఫ్లోటింగ్ బ్రిడ్జిని పర్యాటకులకు అందుబాటులోకి తీసుకువచ్చాం. పర్యాటకులను ఆకర్షించేలా విశాఖను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.

## విశాఖ తూర్పులో 'సూపర్ సిక్స్' పథకాల ప్రచారం

### 28వ వార్డులో ఇంటింటికీ తిరిగిన ఎమ్మెల్యే వెలగపూడి



విశాఖపట్నం, ఫిబ్రవరి 25: విశాఖ తూర్పులో టీడీపీ నేతలు ఇంటింటి సందర్శన చేపట్టారు. ఆ పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు 'బాబు ష్యూరిటీ%--%భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం చేపట్టారు. భానోజీ నగర్, శబరి నగర్ ప్రాంతాల్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు ఇంటింటి సందర్శన చేశారు. అనంతరం బాబు సూపర్ సిక్స్ పథకాలతో కూడిన మేనిఫెస్టో కరపత్రాన్ని పంపిణీ చేశారు. ఆరు గ్యారెంటీలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆ పార్టీ అధికార ప్రతినిధి, 28వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి నక్క కనకరాజు, ఆల్తి అప్పలనారాయణ, నాగుల సన్యాసిరావు, ఇల్లిపిల్లి నర్సింగరావు, ఉరుకుటి పైడిరాజు, నల్ల అప్పలరాజు, సారిపిల్లి మహేష్, ఈగల గోవిందరావు, జోగ సన్యాసిరావు, జోగ సూర్యారావు, నడిగట్ల శంకర్రావు, తోటపల్లి ప్రకాష్, తోటపల్లి శ్రీను, సుంకర శ్యామల, ఉసిరికాయల ధల్లేశ్వరి, మనసా కనక మహాలక్ష్మి, ఆశాన మంగమ్మ, పచ్చిపిల్లి గౌరీ, నాగుల ఆశ్లేష, 28వ వార్డు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పోరాటాల విశాఖ ఉక్కును చేజారనీయం



విశాఖపట్నం, ఫిబ్రవరి 25: పోరాటాలతో సాధించుకున్న విశాఖ ఉక్కును చేజారనీయమని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు స్పష్టం చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు

### 1109వ రోజు దీక్షల్లో పోరాట కమిటీ నేతలు

ఆదివారం నాటికి 1109వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో పాల్గొన్న సీఐటీయూ, కాంట్రాక్ట్ కార్మికులనుద్దేశించి కమిటీ సభ్యుడు వరసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐదు లక్షల మందికి అన్నదాతగా ఉన్న స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకునేందుకు ఎందాకైనా పోరాడతామన్నారు. కార్మికులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నేతలు 1100 రోజులుగా ఉద్యమాలు చేస్తున్నా కేంద్రం ఒక్క అడుగు కూడా వెనక్కి వేయకపోవడాన్ని ఆయన ప్రశ్నించారు. లాభాల్లో ఉన్న కంపెనీని భారీ నష్టాల వైపునకు నెట్టేసి, బీజేపీ ప్రభుత్వం వేలాది మంది కార్మికుల పొట్టకొట్టిందని ఆరోపించారు. ఏపీ ప్రభుత్వం కూడా అత్యధిక ఎంపీలు కలిగి ఉండి కూడా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమైందన్నారు. ఇప్పటికైనా అన్ని పార్టీల నేతలూ ఏకమై ఈ విషయాన్ని ప్రధాని మోడీ దృష్టికి తీసుకు వెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు. సెయిల్‌లో విశాఖ ఉక్కు విలీనానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, డి. ఆదినారాయణ, స్థానిక కార్పొరేటర్ బి. గంగారాం, శ్రీనివాస రాజు, విల్లా రమ్మోహన్ కుమార్, నమ్మి రమణ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఏఆర్ హెచ్‌సీ భూరి విరాళం

### .దేవాలయాల నిర్మాణానికి రూ.1లక్ష అందజేత



..సబ్బవరం, ఫిబ్రవరి 25: రెండు ఆలయాల పునర్‌నిర్మాణానికి విశాఖ పోలీస్ శాఖలోని ఆర్మ్‌డ్ రిజర్వు హెడ్ కానిస్టేబుల్ బోర ఎర్రయ్య భూరి విరాళాల్ని అందజేశారు. సబ్బవరం మండలం గుల్లేపల్లిలోని రామాలయ ఆలయ పునర్‌నిర్మాణానికి ఎర్రయ్య సతీమణి దివంగత కాంచన జ్ఞాపకార్థం రూ.50వేల చెక్కును అక్కడి ఎంపీపీ బోకం రామునాయుడు, పూజారి సమక్షంలో అందజేశారు. అదే విధంగా మల్లునాయుడుపాలెంలోని రావాలమ్మ తల్లి ఆలయ పునర్‌నిర్మాణం నిమిత్తం కూడా మరో రూ.50వేలను సర్పంచ్ బోని నాయుడు సమక్షంలో ఆదివారం అందజేశారు. ఎర్రయ్య దాతృత్వాన్ని ఆయా గ్రామాల వాసులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

## ఘోషా ఆస్పత్రిలో భోజనాలు, పండ్లు పంపిణీ

..విశాఖపట్నం, ఫిబ్రవరి 25: నగరంలో 'హెల్దీ లైఫ్ మై బర్త్ రైట్ సంస్థ మరో గొప్ప కార్యక్రమం చేపట్టింది. విశాఖలోని ఘోషా ఆస్పత్రిలో రోగులకు భోజనాలు, పండ్లు పంపిణీ చేసింది. అనంతరం ఆ ఆస్పత్రిలో నిత్యం రోగులకు భోజనాలు పెడుతున్న వివేకానంద స్వచ్ఛంద సంస్థకు కొప్పిశెట్టి మురళీ కృష్ణ, బృందం రూ.10వేల విరాళాల్ని కూడా అందజేసింది. ఈ సందర్భంగా 100మంది రోగులకు సేవ చేయడంతో వారంతా సంతోషించారు. కార్యక్రమంలో హెల్దీ లైఫ్ మై బర్త్ రైట్ సంస్థ ఫౌండర్ సోమంచి ప్రకాశ్ శాస్త్రి (హైదరాబాద్) పాల్గొన్నారు.



## పూర్వవిద్యార్థుల( తాటితూరు) 2000-2001 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం



భీమునిపట్నం రూరల్, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ : భీమిలి మండలం, తాటితూర్ హై స్కూల్ 5వ ఆత్మీయ 2000.2001 బ్యాచ్ విద్యార్థులు ఎప్పటి వలె ఈ సంవత్సరం కూడా తన పూర్వ విద్యార్థులంతా తన చదివిన తాటితూరు హైస్కూల్లో సుమారు 52 మంది పూర్వ విద్యార్థులంతా కలిసి ముందుగా సరస్వతి దేవిని పూజించి అనంతరం, ఆటపాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా తన చిన్ననాటి జ్ఞాపకాలను, మధుర స్మృతులను చదువుకున్న రోజులను, గుర్తు చేసుకుంటూ, ఉత్సాహంగా ఉంటూ... తాము చదివిన స్కూల్లో ఇప్పటికీ 22 సంవత్సరాల అయినా తాము ఏ పొజిషన్లో ఉన్న, తాము చదువుకున్నటువంటి ఈ స్కూలుని మరువలేమని, అందుకే తాము ఇంతటి స్థితికి రాగలిగిన ఈ స్కూల్ ప్రాంగణాన్ని ఎంచుకొని ఇ క్కడ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగిందని, మేము ఎంత ఎదిగిన ఈ స్కూల్ కి వచ్చేసరికి మేము చిన్ననాటి బాల్య స్నేహితులుమనే నిరూపించి, అలనాటి స్టూడెంట్స్ లాగే తన బెంచీలలో కూర్చొని అలనాటి జ్ఞాపకాలను, మధుర స్మృతులను గుర్తుంచుకొని, తన గురువులను స్మరించుకుంటూ ముగించడమైనది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సురాల వెంకట్రావు(కేబుల్), సరగడ శ్రీను, తుపాకుల పైడిరాజు, తుపాకుల అప్పలనాయుడు, బంగారు రాజు, రమేష్, తాటిపూడి పైడిరాజు, ఉండబట్ల చిన్నారావు,రమాదేవి, బోయి రమణ తదితరులు పాల్గొన్నారు.

### సంపతిపురం లేఅవుట్ నిర్మాణాలపై

## సమగ్ర విచారణ జరిపించాలి

**- సిపిఐ డిమాండ్**



.అనకాపల్లి, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలం అచ్చయ్యపేట గ్రామాన్ని అనుకొని ఉన్న సంపతిపురం లేఅవుట్ 2/2 లో జరుగుతున్న 303 ఇళ్ల నిర్మాణాల పై సమగ్ర విచారణ జరిపించాలని సిపిఐ అనకాపల్లి జోనల్ మండల కార్యదర్శులు వై ఎన్ భద్రం, చెల్లూరు నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లబ్ధిదారులు పట్టాలను సమగ్రంగా విచారణ జరిపించాలని, పత్రికల్లో వచ్చిన విధంగా అక్రమాల పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో అధికారుల పాత్రను కూడా సమగ్ర విచారణ జరిపించాలన్నారు. నకిలీ పట్టాలను తయారుచేసి అమ్మడం ద్వారా లక్షల రూపాయలు చేతులు మారాయని, గ్రావెల్ అక్రమ అమ్మకాలు జరిగాయని వస్తున్న ఆరోపణలపై జుడిషల్ ఎంక్వయిరీ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. అధికార పార్టీని అడ్డం పెట్టుకొని, అధికారులను లొంగదీసుకుని అక్రమాలకు పాల్పడుతూ కోట్ల రూపాయల అర్జించిన వారిపై చర్యలు తీసుకోకుంటే సిపిఐ ప్రత్యక్ష ఆందోళనకు పూనుకుంటుందని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## నేడు వైఎస్సార్సీపీ విస్తృతస్థాయి సమావేశం

అనకాపల్లి, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్: స్థానిక రావు గోపాలరావు కళాక్షేత్రంలో సోమవారం వైఎస్సార్సీపీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్లు పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటలకు నిర్వహించనున్న ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యులు వై.వీ.సుబ్బారెడ్డి, మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపీ బీవీ సత్యవతి హాజరవుతారని తెలిపారు. వైఎస్సార్సీపీ అభిమానులు, కార్యకర్తలు, వలంటీర్లు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, జేసీఎస్ ఇన్చార్జిలు, గృహసారథులు, కార్పొరేషన్ చైర్మన్లు హాజరు కావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## అనకాపల్లి జిల్లాలోా ప్రశాంతంగా ఏపీపీఎస్సీ పరీక్ష

అనకాపల్లి ,ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్జిల్లాలో ఏపీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్ష ప్రశాంతంగా నిర్వహించమని జిల్లా అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఏపీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్షకు 10622 మంది దరఖాస్తు చేయగా ఆదివారం నాటి పరీక్షకు 9060 మంది హాజరయ్యారని తెలిపారు. జిల్లాలో 33 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారనిఅన్నారు. అనకాపల్లి, చోడవరం ,నర్సీపట్నం, మాకవరపాలెం లలో ఉన్న విద్యాసంస్థలలో పరీక్ష నిర్వహించామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా హాజరు శాతం 82.25 గా నమోదయిందని అన్నారు. పరీక్ష ప్రశాంతంగా జరగడానికి జిల్లా అధికారులు ఆదివారం విధులు నిర్వహించారు.

## ఉచిత బి ఎండి క్యాంప్ కు విశేష స్పందన - డాక్టర్. ఆర్ఎస్ నాయుడు



ఆరిలోవ, ఫిబ్రవరి 25,( మేజర్ న్యూస్ )జీవీఎంసీ, 13వ వార్డు , ఆరిలోవ ఎర్ని దుర్గ నగర్, సెక్టర్ - 4 లో ఉన్న నాయుడు పోలీ క్లినిక్ లో ఆదివారం ఉచితంగా కీళ్ల నొప్పులు, ఎముకలలో కాలుష్యం టెస్టులు, బి. ఎం.డి పరీక్షలు 120 మంది కి డాక్టర్. ఆర్.ఎస్ నాయుడు ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు . ఆరిలోవలో గత 24 ఏళ్లగా పోలీ క్లినిక్ నడుపుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు తక్కువ ఫీజుతో వైద్యం అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నరు. పేద ప్రజలకు సేవలందిస్తున్న డాక్టర్. నాయుడుని పలువురు అభినందించారు. ఈ ఉచిత క్యాంపులో డాక్టర్. ఆర్ ఎస్ నాయుడు, కంపెనీ మేనేజర్ ఉదయభాస్కర్ గణేష్, బి.ఎం.డి టెక్నీషియన్ రాజారత్నం, అశోక్ చంద్ర పాల్గొన్నారు.

# వైభోగంగా ఉపమాక వెంకన్న పెండ్లి రాట ఉత్సవం

నక్కపల్లి,ఫిబ్రవరి 25 మేజర్న్యూస్:ఉత్తరాంధ్ర జిల్లాల భక్తుల కొంగుబంగారమైనా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం ఉదయం స్వామివారి వార్షిక పెండ్లిరాట ఉత్సవము వైభోగంగా జరిగింది. గ్రామస్తులు భక్తులు వైదిక సాంప్రదాయ బద్దులు సమక్షంలో మాఘ బహుళ పాడ్యమి పుబ్బ నక్షత్ర యుక్త మేష లగ్నంలో ముహూర్తమును అనుసరించి 10 గంటల 14 నిమిషములకు అర్చక స్వాముల వైదిక క్రియలు పూర్తిచేసిన అనంతరం పెండ్లిరాటం ఉత్సవము నిర్వహించారు. అనంతరం స్వామివారికి నీరాజన మంత్రపుష్పములు సమర్పించిన తర్వాత భక్తులందరికీ తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు అర్చకులు సంకర్షణ పల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు పీసపాటి వెంకట శేషాచార్యులు భాగవతం గోపాలచార్యులు దేవస్థానం ఇన్స్పెక్టర్ వెంకట కూర్మేశ్వరరావు సిబ్బంది గురవయ్య మహేష్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు సర్పంచ్ ప్రగడ వీరబాబు, మాజీ ఎంపీటీసీ కొప్పిశెట్టి





హరిబాబు గ్రామానికి చెందిన యు వి శ్రీనివాసరావు రేజేటి సింగరాచార్యులు, నున్న సుభాష్ గోర్స శ్రీనివాసరావు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## పార్టీ కష్టకాలంలో కష్టపడి పనిచేసిన అనిత

**కష్టాని గుర్తించిన ఆధిష్టానం**

**తొలిజాబితాలో అనిత పేరు ప్రకటన**

నక్కపల్లి,ఫిబ్రవరి 25 మేజర్న్యూస్:తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షు రాలు వంగలపూడి అనిత పాయకరావు పేట నియోజకవర్గం నుండి మరో మారు బరిలో దిగుతున్నారు. ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని మంచి వాక్కు దాటితో మంచి పేరు పొందారు. ఎమ్మెస్సీ, బీఈడీ పూర్తి చేసి పాయకరావుపేట మండలం రాజవరం శివారు గజపతినగరంలో ఎస్జీటీ ఉపాధ్యాయి నిగా పనిచేశారు. తొలిసారి 2013లో పాయక రావు పేట నియోజకవర్గానికి తెదేపా ఇన్చా ర్జిగా చంద్రబాబు నియమించారు. మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకట్రావు వైకాపాలోకి చేర దంతో అనితకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు. 2014లో సుమారు 3 వేల ఓట్ల మెజారిటీతో పాయకరావుపేట నుంచి చెంగల వెంకట్రావుపై విజయం సాధించారు. అయితే పేటలో వర్గపోరు కార ణంగా 2019 ఎన్నికల్లో కొవ్వూరు నుంచి పోటీచేసి ఓటమిచెందారు.ఆ తర్వాత నుంచి పేటలోనే ఉంటున్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను గట్టిగా తిప్పికొట్టడంతో చంద్రబాబు ఆమెను తెలుగు మహిళ అధ్యక్షురాలిగా నియమించడం తోపాటు పొలిట్ బ్యూరో సభ్యురాలిగానూ అవకాశం కల్పించారు. నియోజకవర్గం మొత్తం పాదయాత్ర చేశారు.వర్గపోరు సమసిపోయేలా చేసి అందరినీ ఏకతాటి పైకి తెచ్చుకున్నారు. టీడీపీలో లేడీ ఫైర్ బ్రాండ్ పేరొందిన మాజీ ఎమ్మెల్యే అనిత ఏ మాత్రం భయపడకుండా జగన్ సర్కారుపై అవకాశం వచ్చినప్పుడల్లా విరుచుకుపడుతూనే వున్నారు. కేడలం ఉమ్మడి విశాఖజిల్లాలోనే కాదు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ అన్యాయం, జరిగినా, మహిళలపై దాడులు జరిగినా 24గంటల్లో



అనిత ఆ ప్రాంతానికి వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించి, వారి తరపున గొంతెత్తి ప్రశ్నించేవారు. ఈ క్రమంలోనే మహిళని కూడా చూడకుండా ఈమె పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును పెట్టిన పోలీసులు చివరకు కోర్టు మొట్టికాయలు తినాల్సివచ్చింది. గత ఏడాది సొంత నియోజకవరమైన పాయకరావుపేటలో కూడా తిరగనీయకుండా అడుగడుగునా అనితపై ఆంక్షలు పెట్టినప్పటికీ ఏ నాడూ ఆమె అధైర్యపడలేదు. వెన్ను చూపలేదు. పార్టీ కష్టకాలంలో వైసీపీ ప్రభుత్వంపై, జగన్ పై పార్టీ నాయకులకు ధీటుగా ఘాటైన విమర్శలు గుప్పించారు. 2014 నుంచి 2019 వరకూ ఎమ్మెల్యేగా పని చేసిన అనిత పార్టీ కోసం చేస్తున్న పనినే కొలమానంగా వేసుకొని తక్కువ సమయంలోనే టీడీపీ పొలిట్ భ్యూరో సభ్యురాలిగా నియమితులయ్యారు. తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలిగా ప్రస్తుతం పనిచేస్తున్నారు. టీడీపీ కష్టకాలంలో కూడా ఆమె పోషించిన పాత్రకు పార్టీ అధిష్టానం నుంచే ప్రశంసలు లభించాయి. కష్టకాలంలో పార్టీ పట్ల విధేయత, నమ్మకం కనబర్చడంతో తొలిజాబితాలోనే టీడీపీ - జనసేన ఉమ్మడి అభ్యర్థినిగా ప్రకటించడమే ఇందుకుకారణమని తెలుగుదేశం కేడర్ గర్వంగా చెబుతున్నారు

## ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకర్ల సంఘం నూతన కార్యవర్గం



**ఏక గ్రీవ ఎన్నిక**

పాడేరు,ఫిబ్రవరి 25,మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సంఘం అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా డివిజన్ కార్యవర్గం నూతన ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగింది సంఘం అధ్యక్షులుగా సిహెచ్ వి రమణ , ప్రధాన కార్యదర్శిగా జనపరెడ్డి రమణ , కోశాధికారిగా టమికే సునీల్ కుమార్ తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు. నూతనంగా ఎన్నుకోబడ్డ కార్యవర్గానికి మిగతా సభ్యులు తరుపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు కాగా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి ఈ సందర్భంగా మాట్లాడుతూ... సంఘం బలోపేతానికి కృషి చేస్తూ జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న సమస్య పరిష్కరానికి సమిష్టిగా కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశనికి ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సంఘం జిల్లా అధ్యక్షులు సూర్యారావు,కో ర్ కమిటీ సభ్యులు జ్యోషి, దుర్గ రావు, దేముడు బాబు,లతో పాటు సంఘ సభ్యులు మత్యలింగం, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వేచలంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**64 మందికి కంటి వైద్య పరీక్షలు**

**35 మందికి కంటి ఆపరేషన్ నిమిత్తం ఎంపిక**

దేవరాపల్లి, ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ : మండలంలోని వేచలం గ్రామంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారిచే నిర్వహించిన కంటి వైద్య శిబిరాన్ని ట్రస్ట్ సభ్యులు ఎంపీటీసీ రెడ్డి శ్రీలక్ష్మి బలరాం, చెప్పా నాగేష్, వేచలం నరసింహనాయుడు, వేచలం రామకృష్ణ, వేచలం గ్రామ యూత్ కలిసి ప్రారంభించారు. ఈ కంటి వైద్య శిబిరంలో 64 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులతో పాటు కంట్రీ డ్రాప్స్ అందించడం జరిగింది. అలాగే 35 మంది రోగులను కంటి ఆపరేషన్ నిమిత్తం ఎంపిక చేసినట్లు తెలిపారు. 27 మందిని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి బస్సులో ఆపరేషన్ నిమిత్తం తీసుకు వెళ్లడం జరిగిందని అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గొంప వెంకటరావు తెలిపారు.



గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు వైద్య సేవలు అందిస్తున్న అమ్మ చారిటబుల్ ట్రస్ట్ బృందానికి స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ వైద్య శిబిరంలో సూరెడ్డి శ్రీను, వేచలం గోవింద, రెడ్డి శేషు మాస్టర్, రెడ్డి శ్రీనివాసరావు, శ్రీనివాస్, పైడా మధు, కె.రవి, ఆర్ సత్యారావు, శంకర ఫౌండేషన్ వైద్య నిపుణులు డాక్టర్ హరిచందన, క్యాంపు కోఆర్డినేటర్ అశ్వన్ కుమార్ తదితరులు సేవలు అందించారు.

## రసవత్తరంగా ఎడ్ల పరుగు ప్రదర్శన



**ఘనంగా ముగిసిన ఉమామహేశ్వరి దేవి తీర్థ మహోత్సవాలు**

దేవరాపల్లి, ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో శ్రీ ఉమామహేశ్వరి దేవి కళ్యాణం మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఎడ్ల పరుగు పోటీలు రసవత్తరంగా సాగాయి.ఈ కార్యక్రమంలో 22 ఎడ్ల బళ్ళు పాల్గొన్నాయి. ఈ పోటీలను తిలకించడానికి వేలాది సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ప్రదర్శనలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 20 వేల రూపాయలు, రెండవ బహుమతి 18 వేల రూపాయలు, 3వ బహుమతి 16 వేల రూపాయలు, నాలుగవ బహుమతి 14 వేల రూపాయలు, ఐదువ బహుమతి 12 వేల రూపాయలు, ఆరవ బహుమతి పదివేల రూపాయలు, ఏడవ బహుమతి 8 వేల రూపాయలు 8వ బహుమతి 6వేల రూపాయలు, తొమ్మిదవ బహుమతి 4వేల రూపాయలు పదవ బహుమతి 2వేల రూపాయలను గెలుపొందిన విజేతలకు కమిటీ సభ్యులతో కలిసి వైయస్సార్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు చేతులు మీదుగా అందజేశారు. దీంతోపాటు అమ్మవారి ఉత్సవంలో భాగంగా కోలాటాలు, డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాలతో పాటు పలు సంస్కృతిక కార్యక్రమాలు, భారీ బాణాసంచా కాల్చి, ముగింపు ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.

## జగన్ పాలనలో మహిళా సాధికారతే లక్ష్యంగా అభివృద్ధి

**రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి తారువలో వైసీపీ జిల్లా మహిళా కార్యవర్గ సమావేశం**

దేవరాపల్లి, ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ : రాష్ట్రంలో మహిళా సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో అభివృద్ధి సాగుతుందని రాష్ట్ర వైసీపీ మహిళ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి అన్నారు. మండలంలోని తారువ గ్రామంలో జిల్లా వైసీపీ మహిళా నూతన కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షురాలు ఈర్లె అనురాధ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్ నాయకత్వంలో సంక్షేమం అభివృద్ధితో పాటు ప్రతి దశలో మహిళా సాధికారత, సామాజిక అభివృద్ధి దిశగా పరిపాలన సాగుతుందన్నారు. స్త్రీలు అంటే ఆకాశంలో సగం అనే నానుడి ఉదాహరణగా రాజకీయంగా, ఆర్థికంగా ఇతర అంశాలలో కూడా మహిళలకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారు అన్నారు. వైసీపీ పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అనురాధ మాట్లాడుతూ మహిళలు తమ కాళ్లపై తాము నిలబడి దేశానికే దిశా నిర్దేశం చేయాలనే ఉద్దేశ్యంతో నామినేటెడ్ పదవుల్లో 50 శాతం పదవులు కల్పించి, మహిళలకు అన్ని విధాలుగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్వేచ్ఛ కల్పించారన్నారు. వైసిపి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ ఏపీ



ప్రభుత్వం ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డి బి టి ) ద్వారా దాదాపు రూ .95,867.10 కోట్లుతో 3,43,02,005 మంది మహిళా లబ్ధిదారులకు ప్రయోజనం కల్పించారన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మాడుగుల ఎంపీపీ వేమవరపు పెదబాబును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కె.కోటపాడు ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, దేవరాపల్లి జడ్పిటిసి కర్రీ సత్యం దేవరాపల్లి మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు , జిల్లా మహిళా విభాగం కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## కృష్ణాపురం గ్రామంలో ఘనంగా ప్రపంచ స్వచ్ఛంద సంస్థల దినోత్సవం




పద్మనాభం,ఫిబ్రవరి 25,మేజర్ న్యూస్ : మండలంలో కృష్ణాపురం గ్రామంలో ఉన్న యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ స్వచ్ఛంద సంస్థల దినోత్సవంను యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంను ఎంపీపీ కె.రాంబాబు ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు నలభై మంది యువకులు రక్తదానం చేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలను చూసి మిగిలిన గ్రామాల యువకులు ఆదర్శంగా తీసుకుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.అప్పలనాయుడు, సుంకర అచ్చింనాయుడు,అప్పలరాజు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న స్నేహితుడికి ఆర్థిక సహాయం



అచ్యుతాపురం ఫిబ్రవరి 25మేజర్ న్యూస్..అచ్యుతాపురం 1996 -97 టెన్త్ క్లాస్ అచ్చుతాపురం హైస్కూల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఉదార స్వభావంతో తోటి స్నేహితుడు హరిపురం గ్రామానికి చెందిన విశ్వేశ్వరరావు కు చాలాకాలంగా ఆరోగ్య పరిస్థితి బాగోలేక ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో మిత్రులందరికీ ఆదివారం పళ్ళు , పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేసి ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మిరెడ్డి రాము, కొల్లి రాజకుమార్, తీగల శివాజీ, దూళి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మండల బీజేపీ అధ్యక్షుడిగా చిన్న



రావికమతం ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడిగా గూటాల చిన్నను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు ఉత్తర్వులు జారీ చేశారు. మం దలంలో అర్జాపురం గ్రామానికి చెందిన చిన్న గత కొంతకాలంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖలో వివిధ పదవులు అలంకరించారు. నాయకత్వ లక్షణాలు, పార్టీ పట్ల విధేయత ను గుర్తించి మండల పార్టీ అధ్యక్షుడిగా నియమించామని ఉత్తర్వులో పేర్కొన్నారు .

## బీజేపీకి ఒకసారి అవకాశం ఇవ్వండి

**రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీరామమూర్తి**



రావికమతం ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీకి ఒకసారి అవకాశం ఇవ్వాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈర్లే శ్రీరామ్మూర్తి కోరారు. ప్రజాపోరు యాత్రలో భాగంగా శనివారం మండలంలో వివిధ గ్రామాలలో నాయకులు, కార్యకర్తలు పర్యటించారు ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సమావేశంలో శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి అధికారంలో లేనప్పటికీ ఉచిత బియ్యం,ఉచిత గ్యాస్ కనెక్షన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన లో భాగంగా పేదలకు పక్కా ఇల్లు, విభజన హామీలకు మించి రాష్ట్రానికి ఆర్థిక సాయం, అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్ర రాష్ట్రానికి నేషనల్ హైవేలకు అధికంగా నిధులు మంజూరు చేస్తున్నారన్నారు ఐఐటి ఐఐఎం, సంస్థలు కూడా రాష్ట్రానికి అధికంగా ఇస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఒకసారి భారతీయ జనతా పార్టీకి అధికారం ఇవ్వాలని కోరారు. జనసేన టిడిపి తో పొత్తు కుదరకపోతే 170 నియోజకవర్గాల్లో బిజెపి పోటీ చేస్తుందని ఆయన తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు గూటాల చిన్న తదితరులు పాల్గొన్నారు

## శేరీఖండం గ్రామంలో ఘనంగా అవతార్ మెహెర్ బాబా జయంతి వేడుకలు.

పద్మనాభం,ఫిబ్రవరి25,మేజర్ న్యూస్:మండలంలో శేరీఖండం గ్రామంలో అవతార్ మెహెర్ బాబా 130 వ జయంతి వేడుకలను ఆదివారం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలోబాగంగా అవతార్ మెహెర్ బాబా చిత్ర పటంతో ఉదయం గ్రామంలో భక్తిగీతాలతో నగర సంకీర్తన కార్యక్రమంను భక్తి శ్రద్ధలతో జరిపారు. అలాగే సాయంత్రం మెహెర్ బాబా చిత్ర పటం వద్ద ఎంపీపీ కె.రాంబాబు పూజలు చేసారు.అనంతరం బాబా బోధనలను గురువులు భక్తులకు బోధించారు. ఈ సందర్భంగా మద్యాహ్నం సుమారు మూడు వేల మందికి అన్నదానం చేసినట్లు కార్యక్రమ ప్రతినిధి నమ్మి వెంకట్రావు చెప్పారు.

# పాతపట్నం టిక్కెట్ రెడ్డిశాంతికి ఇస్తే మద్దత్తు ఇచ్చే ప్రసక్తిలేదు

## - అసమ్మతి నేతలతో విడివిడిగా చర్చలు జరిపిన - రీజనల్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి



**కొత్తూరు, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** పాతపట్నం వైసీపీ టిక్కెట్ ఎమ్మెల్యే రెడ్డి శాంతి కి ఇస్తే ఎటువంటి పరిస్థితుల్లో ఆమెకు మద్దత్తు ఇచ్చేప్రసక్తి లేదని వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డికి ఎమ్మెల్యే వ్యతిరేక వర్గీయులు స్పష్టం చేశారు. ఆదివార నియోజకవర్గం అసమ్మతి నేతలు విశాఖలో సుబ్బారెడ్డి ని కలసి పరిస్థితి ని వివరించారు. ఆమెకే టిక్కెట్ ఇస్తే తామంతా తప్పకుండ వ్యతిరేకిస్తామని ఆయనకు తెలియజేశారు. నియోజకవర్గపరిధిలో గల హిరమండలం జడ్పిటిసి ఉపఎన్నికలో తన కుమారుడ్ని గెలిపించుకోలేక పోయిందని, తనకు ఎదురు తిరిగిన నాయకులపై కేసులు పెట్టించి వేదించారని అన్నారు.గత నాలుగేళ్లలో పంచాయితీ ల నుండి ఎమ్మెల్యేను కేడర్ వ్యతిరేకస్తున్నట్లు సుబ్బారెడ్డి కి ఇచ్చిన వినతి పత్రం లో పేర్కొన్నారు. వైసీపీ కి వెన్నుపోటు పొడిచి తెలుగుదేశం పార్టీ కి చెందిన కలమట వెంకటరమణ పై విజయం సాధించాలంటే స్థానిక వ్యక్తికీ టిక్కెట్ ఇవ్వాలని లేనట్లైతే దేశం విజయం సునాయాసం అవుతుందని సుబ్బారెడ్డి కి తేలిపారు.నియోజకవర్గం లో తీవ్ర వ్యతిరేకత ఎదురఔతున్న పార్టీని ఒక త్రాటిపై తీసుకొని రావడానికి ఎమ్మెల్యే సమన్వయం చేయ లేకపోయారని ఆయనకు తెలియజేశారు. ప్రజలను , కార్యకర్తలు పట్టించుకోక పోవడం వలన ఎమ్మెల్యే ని పలుగ్రామాల్లో అడ్డుకొన్నారనే విషయాన్ని వారు ఆయన వద్ద గుర్తు చేశారు. తోలుత యన్ ఆర్ ఐ మాజీ జడ్పిటిసి బుయ్యాల చిట్టిబాబు, శాసన సభ్యునిగా పోటీచేసిన కామాక్షి ప్రసాద్ బ్రహ్మ, మార్కెట్ కమిటీ మాజీ డైరక్టర్ లోహితాక్షుడు , మాజీయం పి టి సి రామకృష్ణ , వైసీపీ నేత తాతబాబు తో వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ఆ తర్వాత వైసీపీ జిల్లాకోశాధికారి లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు తో ప్రత్యేకంగా సుబ్బారెడ్డి చర్చించారు. తర్వాత ఆందోళన వ్యక్తం చేసిన నియోజకవర్గం నేతలకు ఆయన సముదాయించారు. పాతపట్నం సమస్యను ముఖ్యమంత్రి దృష్టి కి తీసుకొని వెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడంతో అసమ్మతి దారులు శాంతించారు.ఐదు మండలాలు నుండి జడ్పిటిసిలు,యంపిపి లు, ఎంపిటిసిల తో సహా పాడి అప్పారావు, మెండ సుదర్శనరావు, బమ్మిడి జగన్నాదం, యంపిపి సవర సావిత్రి , లింగాల ఉషారాణి, వెలమ సంగం డైరక్టర్ గంగు వాసుదేవరావు , సి హెచ్ సి డైరక్టర్ కనకాల కరెన్న, పొలాకి నరేష్ , తదితరులు సుబ్బారెడ్డి ని కలసిన వారిలో ఉన్నారు.

# అంటరానితనంపై అలుపెరుగని సమరం 'అంబేద్కర్'

## - భారతీయ సమాజానికి దార్శనికునిగా నిలిచిన స్థితప్రజ్ఞుడు - రాష్ట్ర షెడ్యూల్ కులాల కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** అంటరానితనంపై అలుపెరుగని సమరం, భారతీయ సమాజానికి దార్శనికునిగా నిలిచిన స్థితప్రజ్ఞుడు భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర నేటితరం అతడిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని రాష్ట్ర షెడ్యూల్ కులాల కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ అన్నారు. ఛైర్మన్ ఆదివారం తన పర్యటనలో భాగంగా శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం ముక్తంపురం కొండ ప్రాంతం సమీపాన డా. బి ఆర్ అంబేద్కర్ సామాజిక భవన శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ఎచ్చెర్ల శాసన సభ్యులు గొర్లె కిరణ్ తో కలసి శంకుస్థాపన గావించారు. కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ పై ఒక గీతాన్ని అలాపించారు. నిర్వహణ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికీ దిశానిర్దేశం చేసిన మహనీయులని అంబేద్కర్ జీవితాంశాలు కొన్ని వివరించారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఎస్సీ ఉద్యోగులు ముందుకు వచ్చి రూ.20 లక్షల వ్యయముతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక భవనాన్ని నిర్మించడానికి ముందుకు వచ్చిన వారికి అభినందనలు తెలుపుతూ, భవన నిర్మాణం వేగవంత చేయాలని, సామాజికభవనాన్ని అందరూ వినియోగించుకోవాలన్నారు. రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు కోరిన వెంటనే స్మశానవాటికలు మంజూరు చేశారని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎచ్చెర్ల శాసన సభ్యులు గొర్లె కిరణ్ మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని అటువంటి మహనీయుని విగ్రహం ఎక్కడ ఏర్పాటుచేసిన తనవంతు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ప్రపంచంలోని అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించిన భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ నిర్దేశించిన సామాజిక న్యాయ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. హక్కుల కోసం, అభ్యున్నతి కోసం పాటు పడిన భారతరత్న అంబేద్కర్ కోసం సామాజిక న్యాయ మహా శిల్పం పేరిట విజయవాడలో ఏర్పాటు గౌరవ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటుచేసిన 125 అడుగుల విగ్రహం ప్రతి ఒక్కరిలో స్ఫూర్తినిస్తుందన్నారు. కార్యక్రమానికి జై భీమ్ భవన సాధన కమిటీ అధ్యక్షులు దువ్వాన అప్పలసూరి కార్యక్రమానికి అధ్యక్షతవహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రజని, మాల మహానాడు రాష్ట్ర మహిళా అధ్యక్షులు మల్లేశ్వరి, సాంఘిక సంక్షేమ శాఖ, ఉప సంచాలకులు విశ్వమోహన్ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి కె బాల మాన్ సింగ్, జెడ్పిటిసి టోంపల సీతారామ్, దువ్వాన అప్పలసూరి టీచర్ జై భీమ్ భవన సాధన కమిటీ అధ్యక్షులు, కొండములగాం సర్పంచ్ జి అప్పలనాయుడు, ఎంపిటిసి రెడ్డి వాసు, మాజీ సర్పంచ్ రాందాస్, దళితా మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు దత్తి గోవింద రావు, లుకలాపు అప్పలనాయుడు, కుప్పిలి చంటి భీమ్ భవన సాధన కమిటీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ -2 పరీక్షలను పరిశీలించిన

## జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహిస్తున్న గ్రూప్ -2 పరీక్షలను జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. స్థానిక అఫీషియల్ కాలనీలో గల గీతాంజలి పాఠశాలలో జరుగుతున్న ఏ.పి.పి.ఎస్.సి గ్రూప్ -2 పరీక్షల నిర్వహణను కలెక్టర్ ఆదివారం ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షలు వ్రాసే అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చూడాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో రూట్ ఆఫీసర్ జిల్లా ఉద్యాన అధికారి ఆర్.వి.వి ప్రసాద్, లైజన్ ఆఫీసర్ పి. ఉమామహేశ్వర రావు, సూపరెంటెండెంట్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# మోడీ నాయకత్వానికి అండగా నిలవండి

## నరసన్నపేట అసెంబ్లీ కన్వీనర్ గొద్దు భాగ్యలక్ష్మి



**నరసన్నపేట, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** నరసన్నపేట భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ గొద్దు భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నరసన్నపేట నియోజకవర్గంలోని మండలాల్లో, గ్రామాల్లో నియోజకవర్గ నాయకులు ప్రజా పోరు యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం గొటివాడ, హుస్సేన్ పురం, కరవంజ, పాగోడు, తిమడాం, ఆదివారం సారవకోట మండలం అనుపురం, సారవకోట, నవతల, లంబ, ధర్మ లక్ష్మీపురం గ్రామాల్లో పర్యటిస్తూ కేంద్ర ప్రభుత్వ విధానాలను పథకాలను వివరించారు. ప్రజలు గమనించి భారతీయ జనతా పార్టీకి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని పక్కన పెట్టి కక్షపూరిత రాజకీయాలతో పరిపాలన సాగిస్తుందని, కేంద్రం నుంచి వచ్చిన నిధులను పక్కదోవ పట్టించి అభివృద్ధి రహితంగా రాష్ట్రాన్ని మార్చారని రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దారని, కేంద్ర ప్రభుత్వ పథకాలను, నిధులను పక్కదోవ పట్టిస్తూ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు మోడీ నాయకత్వానికి ప్రజలందరూ మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు కొణతల మణెమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడడానికి, కేంద్రంలో మళ్లీ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయ్యేందుకు ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ ప్రజా పోరు యాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నరసన్నపేట అసెంబ్లీ కన్వీనర్ గొద్దు భాగ్యలక్ష్మి, కో - కన్వీనర్ కరుకోలా రామారావు, సీనియర్ నాయకులు పెడాడ తులసిరావు, జలుమూరు మండల అధ్యక్షుడు కె.రమణ మూర్తి, సారవకోట మండల అధ్యక్షులు ఎస్. షణ్ముఖరావు సతీష్, రమణ పాల్గొన్నారు.

# 'బాబు సూపర్ సిక్స్' తోనే సంక్షేమ పాలన



## : సారరవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తి'రి

**నరసన్నపేట, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ ప్రకటించిన "బాబు సూపర్ సిక్స్" పథకాల అమలు ద్వారా సంక్షేమ పాలన సాధ్యమవుతుందని సారవకోట మండల టిడిపి అధ్యక్షుడు, క్లస్టర్ సిక్స్ ఇంచార్జ్ కత్తిరి వెంకటరమణ అన్నారు.కిన్నెరవాడ,గోపాలపురం,వడ్డీనవస, గుమ్మపాడు తదితర గ్రామల్లో నరసన్నపేట టిడిపి ఇన్చార్జి శ్రీ బగ్గు రావు మూర్తి ఆదేశాల మేరకు పాల్గున్నా కత్తి'రి మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో ప్రజలకు కష్టాలు, కన్నీళ్లే మిగిలాయని అన్నారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక సమస్యల పరిష్కారంలో ముందుంటామని హామీ ఇచ్చారు. టిడిపి అధికారంలో వచ్చాక చేపట్టే సంక్షేమము మరియు అభివృద్ధి గురించి ఇంటింటికీ వెళ్లి బాబు సూపర్ సిక్స్ క్యాలెండరు ఇచ్చి మొబైల్ బాట్ యాప్ లోని శంఖారావం రిజిస్ట్రేషన్ చేయటం స్వయంగా చేయటంతో పాటు గతంలో చేసిన అభివృద్ధి మరియు రేపు అధికారంలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై కూడా హామీలను వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తర్ర లచ్చుమ్,మట్ట గోవిందరావు, చల్ల జనార్దన్,ఇప్పిలి సత్యం,ఇప్పిలి చంద్రయ్య, బలగ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# గౌత శిరీష ను కలిసిన జనసేన నాయకులు దానేటి శ్రీధర్



**పలాస, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** తెలుగుదేశంరాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పలాస నియోజకవర్గం టిడిపి ఇంచార్జి, జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థిని గౌతు శిరీషను మర్యాద పూర్వకంగా కలిసిన జనసేన జిల్లా అధ్యక్షులు చంద్రమోహన్, జనసేన నాయకులు దానేటి శ్రీధర్, సంతోష్ పండా తదితరులు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో సమన్వయ బాధ్యతలపై చర్చలు జరిపారు. ఉమ్మడి అభ్యర్థి గెలుపుకు అందరూ సహకరించాలని ఇరు పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

## గ్రూప్ -2 పరీక్షా కేంద్రాన్ని

# తనిఖీ చేసిన జె. సి ఎం నవీన్



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** గ్రూప్ -2 పరీక్షా కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ తనిఖీ చేశారు. ఆదివారం ఉదయం ఎచ్చెర్లలో గల శ్రీ శ్రీ వెంకటేశ్వర ఫార్మసీ మరియు పాలిటెక్నిక్ కళాశాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రూప్ -2 పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. అభ్యర్థుల సంతకాల రిజిస్టర్లను చూశారు. రోల్ నెంబర్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. పరీక్ష సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని ఇన్విజిలేటర్లకు సూచించారు. ఈ పర్యటనలో రూట్ ఆఫీసర్ మత్స్య శాఖ డిడి శ్రీనివాస రావు, లైజన్ ఆఫీసర్ రమా దేవి, సూపరెంటెండెంట్ భూపాల్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణలో ఎంపీ



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం నియోజకవర్గం గార మండలం అంబటివానిపేట గ్రామ జంక్షన్ వద్ద బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో 82 కేంద్రాలలో ప్రశాంతంగా

# ముగిసిన గ్రూప్ 2 పరీక్షలు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళంజిల్లాలో ఆదివారం నిర్వహించిన ఏపీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్షలు 82 కేంద్రాలలో ప్రశాంతంగా ముగిసాయి. జిల్లా మొత్తం మీద హాజరు కావలసిన అభ్యర్థుల సంఖ్య 24,500 మంది. 82 కేంద్రాలలో నేడు పరీక్షకు హాజరైన అభ్యర్థుల సంఖ్య 20,554 పరీక్షలకు హాజరుకాని అభ్యర్థుల సంఖ్య 3,946.

## 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్‌ను

# వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** నేషనల్ హెల్త్ మిషన్ ప్రాజెక్ట్ లో భాగంగా స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాల వద్ద 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ 23.75 కోట్ల తో నిర్మించనున్న బ్లాక్ ను ప్రధాని మోడీ వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఆదివారం ప్రధాని గుజరాత్ రాష్ట్రంలోని రాజకోట్ లో జరిగిన సమావేశం నుండి దేశ వ్యాప్తంగా హెల్త్ కేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రారంభాలు , శంకుస్థా పనలు చేయగా, మన రాష్ట్రంలో 9 క్రిటికల్ కేర్ బ్లాక్ లను వర్చుల్ గా శంకుస్థా పనలు చేశారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మెడికల్ కళాశాల నుండి లైవ్ టెలికాస్ట్ ద్వారా జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్ ఎపిఎచ్ఎమ్ ఐడిసి ఈఈ ఎమ్ సత్యప్రభాకర్, సూపరెంటెండెంట్ స్వామినాధన్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా బి. మీనాక్షి, మెడికల్ కళాశాల వెంకటాచలం, డిప్యూటీ సూపరెంటెండెంట్ డా.కె సునీలా నాయక్, హెచ్ డి ఎఫ్ సి సలహా సభ్యులు, సిఎస్ఆర్ఎమ్ సుభాషిణి, ఎం సత్యానంద్, విద్యార్థినీ విద్యార్థులు తిలకించారు అనంతరం జిల్లా కలెక్టర్ శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు.

## వైభవంగా గోల్డ్ స్టార్ శ్రీ షిరిడి సాయి

# అలయ వార్షికోత్సవమ్ ప్రత్యేక పూజలు

## : ఎంపీపీ



**లక్కవరపుకోట, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** మండలం లోని జమ్మదేవి పేట పంచాయతీ గోల్డ్ స్టార్ జంక్షన్ లో గల శ్రీ షిరిడీ సాయి ఆలయ 20 వ వార్షికొత్సవము ఆదివారం ఆలయ ధర్మకర్తలు బెహరా కిరణ్ బెహారా వరహాల బాబు కుటుంబసభ్యుల అద్వర్యం లో వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు పాల్గొని సాయి నాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన అన్నసమారధన లో పాల్గొని ప్రసాదాన్ని భక్తులకు వడ్డించారు అనంతరం సాయంత్రం జరిగిన తీర్థం లో వివిధ సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు బొజంకి ఎర్రినాయుడు పెదిరెడ్ల వెంకటేష్ మొయ్యి దేముడు తామరాపల్లి చెల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

17వ సూర్య శ్రీకాకుళం

## బ్రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో

# ఉచిత మెగా వైద్య శిభిరం




**శ్రీకాకుళం, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** ఎచ్చెర్ల మండలం, పెద్ద కొంగరాం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిభిరంను స్థానిక సర్పంచ్ గుండ భాగ్యశ్రీ ప్రారంభించారు, ఈ సందర్బంగా భాగ్యశ్రీ మాట్లాడుతూ బ్రెడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో, మహధాన్ అగ్రి టెక్ కంపెనీ ఆర్థిక సహకారంతో, జెమ్స్ హాస్పిటల్ రాగోలు వారి సమన్వయంతో ఉచిత మెగా వైద్య శిభిరం ఏర్పాటు చేయటం చాలా అభినందనీయమైనదని కొనియాడారు, చాలా మంది రోగులు బయటకు వెళ్లి వైద్యం చేయించుకోలేనివారికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని, తద్వారా డబ్బు ఆదా అవుతుందని తెలియచేసారు. డాక్టర్ హిమశ్రీ మాట్లాడుతూ ఇక్కడ మెడికల్ క్యాంపు లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, రోగులకు మంచి వైద్యం చేసానని తృప్తి ఉందని, బ్రెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఇలాంటి కార్యక్రమాలు జరపటం ఆనందించదగ్గ విషయం అన్నారు, సుమారు 100 మందికి పైగా ఉచిత వైద్యం మరియు మందులు పొందేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రెడ్స్ సిబ్బంది భాను, కళ్యాణి, సూర్య కుమారి, జగన్నాద్, గణపతి, దేవ్ మరియు జెమ్స్ పిఆర్ఓ వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

## పేట అభ్యర్థి ఎంపికపై

# కొనసాగుతున్న ఉత్కంఠ

**నరసన్నపేట, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** నరసన్నపేట తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎంపికపై ఉత్కంఠ కొనసాగుతుంది. శనివారం ప్రకటించిన స్థానాల్లో నరసన్నపేట అభ్యర్థి ఎంపిక జరగకపోవడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది. నరసన్నపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ టికెట్ ఆశిస్తున్న బగ్గు శ్రీనివాస రావు తన ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగిస్తున్నారని, టికెట్ కేటాయింపు తనకే అని పార్టీ శ్రేణులు వద్ద వ్యాఖ్యానిస్తున్నట్టు సమాచారం. తెలుగుదేశం అధి నేత నరసన్నపేట అభ్యర్థి ఎంపికపై ఐవిఆర్ఎస్ ద్వారా సేకరించిన సమాచా రం మేరకు ఎటువైపు మొగ్గు చూపుతారా అని శ్రేణులు ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారు. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ నియోజకవర్గంలో తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తున్న నరసన్నపేట మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి. పార్టీ శ్రేణులను ఎన్నికలకు సమాయత్తం చేసేందుకు శనివారం మండల స్థాయి సమావేశాలు నిర్వహించారు. ప్రచారంలో కూడా దూసుకుపోతున్నారు. నరసన్నపేట అభ్యర్థిని ఎంపిక చేస్తే గెలుపు కోసం చేసే ప్రయత్నంలో ముందుంటామని తెలుగుదేశం పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు వ్యాఖ్యానిస్తున్నారు.

## 'వినూత్న విరాళం' ఆలయ

# పునర్నిర్మాణానికి పెళ్ళికానుక



**నరసన్నపేట, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణానికి చెందిన చౌత వీరభద్రాచారి మనవరాలు అనుపోజు అపర్ణ వివాహము సందర్భముగా బంధువులు స్నేహితులు ఇచ్చిన పెళ్ళికానుక నగదు రూపేనా వచ్చిన సుమారు లక్షా మూడు వేల రూపాయలను నరసన్నపేట పట్టణంలో నిర్మాణంలో ఉన్న స్థానిక భ్రమరాంబికా సహిత మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణానికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నూతన దంపతులు అపర్ణ, అవినాష్ కుటుంబ షణ్ముఖరావు, శ్రీమతి లలితా పృద్వి, ఆలయ అర్చకులు జంగం కార్పొరేషన్ డైరెక్టర్ వాసనాభి దుర్గా మల్లికార్జునరావు పాల్గొన్నారు.

# శంకరామం విజయవంతం చేయండి

## : బగ్గు రమణమూర్తి



**సారవకోట, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండల తెలుదేశం పార్టీ అధ్యక్షులకు మరియు కార్యకర్తలులకు బూతు కన్వీనర్లకు మరియు గ్రామ స్థాయి కార్యకర్తలు లకు నేడు జరగబోయే శంఖరవం కార్యక్రమానికి మండల నాయకులు అధ్యక్షులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొలనాని టీడీపీ మాజీ శాసనసభ్యులు నరసన్నపేట నియోజకవర్గం ఇంచార్జి బగ్గు రమణమూర్తి పిలుపునిచ్చారు అలాగే ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో తరలి రావాలని ఆయన కోరెరు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసులో అరెస్టై విడుదలైన తరువాత శ్రీకాకుళం జిల్లాకు రావడం ఇదే మొదటిసారి అలాగే స్థానిక ఎన్నికలు ఇంకా కాస్త సమయం ఉండటంతో ఆయన మన జిల్లా రావడం చాలా సంతోషకారమని ఆయన చెప్పారు కాబట్టి ఈ శంకరమం విజయవంతం చేయాలని రమణమూర్తి కోరారు ప్రస్తుతం ఈ ప్రభుత్వం లో జరుగుతున్న అన్యాయాలు ప్రజలకు తీర్వ ఇబ్బందులులకు కలుగుతున్నాయని ప్రజలకు రాబోయే టీడీపీ ప్రభుత్వం అన్ని విధానులుగా ఆదుకుంటామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమం లో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గున్నారు.

# బేబీ నాయనకు ఎమ్మెల్యే టికెట్ ఖరారు పట్ల హర్షం



**బాడంగి, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థిగా ఆర్ ఎస్ వి కె కె రంగారావు( బేబీ నాయన ) ను టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మరియు జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ లు ఖరారు చేయడం పట్ల ఆదివారం టిడిపి పార్టీ బాడంగి మండల అధ్యక్షులు తెంటు రవి బాబు టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు వైస్ ఎంపీపీ టు సింగిరెడ్డి భాస్కర రావు కార్యదర్శి ఎల్ సత్యం మాజీ ఎంపీపీ బొంతు త్రినాధ్ సర్పంచ్ తెంటు చిరంజీవి రావు మండలంలోని టిడిపి పార్టీ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా తెంటు రవిబాబు మాట్లాడుతూ బొబ్బిలి అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మంచి మనసున్న మారాజు బేబీ నాయనని ఆయనకు పదవి ఉన్న లేకపోయినా తన సొంత నిధులతో నియోజకవర్గ అభివృద్ధికి లక్షలాది రూపాయలు ఖర్చు చేశారని ఇప్పటికీ ఖర్చు పెడుతూనే ఉన్నారని గ్రామాల్లో రహదారులకు కాలువలకు మంచినీరు బావులు ఆలయాలు నిర్మాణానికి పేద ప్రజల ఆరోగ్యమునకు అండగా ఉంటూ తన సొంత నిధులతో ఖర్చుపెట్టి ప్రజల మన్ననలను పొందిన మంచి మనిషి బేబీ నాయన అని అటువంటి మంచి వ్యక్తికి బొబ్బిలి టిడిపి పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఖరారు చేసిన టిడిపి జనసేన పార్టీ అధిష్టానమునకు ఆయన ధన్యవాదాలు తెలిపారు బాడంగి మండలంలోని ప్రజలందరితో స్నేహభావంతో ఉండి మండలంలోని టిడిపి నాయకులందరినీ సమన్వయంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కలసి మెలిసి పనిచేసేటట్లు మా వంతు కృషి మేము చేస్తామని మూడువేల ఓట్లు కంటే అధికంగా మండలము నుండి మెజార్టీ వచ్చేటట్లు సైనికుల్లా పని చేస్తామని ఆయన హామీ ఇచ్చారు టిడిపి పార్టీ ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ ఏపీ ఎరుకల సేవా సంఘం విజయనగరం జిల్లా అధ్యక్షులు గజరాయనవలస ఎంపీటీసీ పాలవ లస గౌరు మాట్లాడుతూ బేబీ నాయన గెలుపునకు మా గిరిజనులమంతా ఆయన వెంటే ఉంటామని ఆయన గెలుపునకు నా వంతు కృషి నేను చేస్తానని ఆయన చెప్పారు

# ఏపి జె.ఏ.సి చలో అసెంబ్లీ వాయిదా సమంజసం కాదు

### : ఎపిటిఎఫ్

**బొబ్బిలి, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** 15 లక్షల మంది ఉద్యోగ ,ఉపాధ్యాయ కార్మిక, పించనుదారుల సమస్యల పరిష్కారానికిపోరాటం చేయాల్సిన ఏపి జెఎ సి ఒంటెద్దు పోకడతో ఎలాంటి స్పష్టత ప్రభుత్వం నుండి పొందకుండా 27 వ తేదీన నిర్వహించే లిచలో అసెంబ్లీలి కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు రాష్ట్ర జె ఏ సి నాయకులు ప్రకటించటం సమంజసం కాదని ఎపిటిఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని ఆ శాఖ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు అన్నారు. ఆదివారం స్థానిక ఎన్జీవో హోమ్‌లో మండల నాయకులతో జిల్లా గౌరవాధ్యక్షులు జోగి నాయుడు అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులంతా జె ఏ సి నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఉద్యమ స్పూర్తితో సమస్యల పరిష్కారం కొరకు పోరాటం చేయాల్సిన ఏపి జె ఏ సి ఉద్యమం పై నీళ్లు చల్లేలా వాయిదా ప్రకటనలు చేయటం లక్షలాది ఉద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేయటమేనని వారు అన్నారు. జె సి రాజు మాట్లాడుతూ 20కోట్ల రూపాయల ఆర్థిక బాయిలపై ,2004 ముందు నియామక మైన వారికి పాత పింఛను అమలు, పి ఆర్ సి బకాయిలపైఏవిధమైన స్పష్టత లేకుండా అర్ధంతరంగా వాయిదా వేయడం లక్షలాదిమంది ఉద్యోగులను, ఉపాధ్యాయులను తప్పుదోవ పట్టించటమే నని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ఈ సమావేశంలో సిహెచ్ జె ప్రవీణ్ కుమార్, ఎల్లయ్య, లక్ష్మణ రావు, శ్రీను, మోహన రావు, భక్త దర్శనం,ప్రసాద్, పరిసి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# తెలగజాతి బీసీల్లోకి చేర్చే వరకు పోరాటం

**- రాజకీయ పార్టీలపై ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యం**
**- జేఏసీ కమిటీ ద్వారా చివరి అస్త్రం**
**- ఉత్తరాంధ్ర తెలగజాతి సదస్సులో పివిఆర్ వెల్లడి**

**పూసపాటిరేగ, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** తన చివరి రక్త బొట్టు వరకు తెలగజాతిని బీసీల్లోకి చేర్చే వరకు తన పోరాటం కొనసాగుతుందని తెలగజాతి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లంటి వెంకట రామారావు ఆవేశపూరితంగా అన్నారు రాష్ట్రస్థాయి తెలగా గర్జన పూసపాటి రేగ తెల్లగా జాతిని విభజించు పాలించు అన్న రీతిలో రాజకీయ పార్టీలు వాడుకొని మోసం చేస్తున్న విషయాన్ని వివరించారు తెలగ జాతిని బీసీల్లో చేర్చకపోవడం వలన అన్ని రంగాల్లోనూ తెలగజాతిని బీసీల్లో చేర్చకపోవడం వలన 30 లక్షల మంది హైదరాబాద్ విజయవాడ ముంబై వంటి పాచి పని చేసుకుంటున్నా సందర్భాలు అనేకు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా తెలగ జాతి అంతా ఐక్యంగా ఏర్పడి బీసీల్లో చేర్చే వరకు పోరాటవలసిన అవసరం ఉందన్నారు. తెలగ జాతి గ్రామస్థాయి నుంచి మండలం నియోజకవర్గ జిల్లా రాష్ట్రస్థాయిలో జేఏసీ కమిటీలుగా ఏర్పడి ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు తమకు రిజర్వేషన్లు కల్పించుకుంటే ఎన్నికల్లో మనకు సహకరించిన వారికి గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు. అనంతరం చివరలో తెల్లగా జాతి ఐక్యత వర్ధిల్లాలి అంటూ తెలగాలను బీసీల్లో చేర్చే విధంగా ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాలంటూ ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో పూసపాటిరేగ వైస్ ఎంపీపీ రమేష్ రణస్థలం ఏఎంసీ చైర్మన్ ప్రసాద్ రావు, జగన్నాథం పసుపులేటి గోపి, గిరిబాబు, పుప్పాల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక అక్రమ దోపిడీ తక్షణమే అరికట్టాలి



**జలుమూరు, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** జగన్ రెడ్డి, వైసీపీ నాయకులు ఇసుక దోపిడీ అధికారుల కళ్ళకు కనిపించడం లేదా అని మాజీ శాసన సభ్యులు ఇంచార్జ్ బగ్గు రమణమూర్తి ప్రశ్నించారు. జగన్ రెడ్డి ఇసుక దందాకు వ్యతిరేకంగా సెల్ఫీ ఛాలెంజ్ చేపట్టిన నిరసన కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు ఇంచార్జ్ బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. సుప్రీం కోర్ట్, కేంద్ర పర్యావరణ శాఖ ఆదేశాలు పక్కన పెట్టి నేటికీ అక్రమ ఇసుక తరలించడన్ని నిరసన తెలుపుతూ వైసీపీ నాయకులు చేస్తున్న ఇసుక దోపిడీని ఖండించాలంటూ ప్లేకార్డులు చేత పట్టుకొని జలుమూరు మండలం దొంపక గ్రామం ఇసుక ర్యాంప్ వద్దకు చేరుకున్నారు. ఇసుక దోపిడీని తక్షణమే నిలుపుదల చెయ్యాలంటూ నినాదాలు చేశారు. ఇసుక తవ్వాకల్లో పెద్ద ఎత్తున ఉల్లంఘనలు జరుగు తున్నాయి అని. అయినా సరే భారీ యంత్రాలతో ఇరవై నాలుగు గంటలు తవ్వేస్తూ ఒక్కే రోజుకి వెయ్యి నుండి రెండు వేల టన్నుల వరకు ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది అని చేతిరాతతో బిల్లులు ఇస్తున్నారు తప్ప కంప్యూటర్ బిల్లులు గాని సీసీ కెమెరాలు గాని అక్కడ వాడటం లేదు అని రాష్టంలో మరియు నియోజ కవర్గంలో ఎటువంటి అనుమతులు లేకుండా పెద్ద ఎత్తున ఇసుక అక్రమ దందా నడుస్తుంది అని, పేద ప్రజలకు ఇసుక దొరకకుండా చేసి, ఇసుకలో దోచుకున్న డబ్బుతో రానున్న ఎన్నికల్లో గెలవాలి అని జగన్ రెడ్డి కుట్రలు పడుతున్నారు అని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు వెలమల చంద్రభూ షణ బగ్గు గోవింద, కింజరాపు సత్యనారాయణ, బైరి భాస్కర్ రావు, రోనాంకి కృష్ణం నాయుడు, సూరపు నారాయణ దాసు, డోల ప్రసాద్, నక్క రమేష్, తర్ర బలరాం, తమ్మన్న, సతీష్, తర్ర శిమ్మ తరకేశ్వర్ రావు, తర్ర ఉపేంద్ర, పొన్నాడ దలయ్య, రేగాణ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం

## ఘనంగా అవతార్ మెహర్ బాబా జయంతి వేడుకలు



**బొబ్బిలి, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** అవతార్ మెహర్ బాబా,130 వ జయంతోత్సవాలు ముగింపు సందర్భంగా ఆదివారం బాబా వారి చిత్రపటాన్ని నగరవీధుల్లో ఊరేగించారు. ఈ మేరకు భక్తులు సామూహిక బాబా సంకీర్తనలు పాడుతూ బొబ్బిలి పట్టణమంతా ఊరేగింపు చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వెలమలకు రాజకీయ పార్టీలు ప్రాధాన్యత కల్పించాలి

### ఉత్తరాంధ్ర వెలమ కుల సంక్షేమ సంఘాల డిమాండ్



**వంగర, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో వెలమ కులస్తులకు 4 పార్లమెంటు స్థానాలు, 13 అసెంబ్లీ స్థానాల కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరుతున్నట్లు ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న వివిధ వెలమకుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు చుక్క చినబాబు,బొత్స వరప్రసాద్, దొగ్గ దేముడు బాబు ఉత్తరాంధ్ర లో ఉన్న వెలమకుల సంక్షేమ సంఘాల డిమాం డ్ చేశారు. ఆదివారం గజపతినగరంలో వెలమసంక్షేమ సంఘం అధ్యక్షు లు దొగ్గ దేముడు బాబు ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర వెలమకుల సంక్షేమ సంఘం ప్రతిని ధుల సమావేశం నిర్వహించారు.విశాఖపట్నం వెలమ సంక్షేమ సంఘం సెంట్రల్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు చుక్క చినబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వెలమ కులస్తుల 32 లక్షల జనాభా ఉన్నామని, కావున నాలుగు ఐదు రోజుల్లో అన్ని రాజకీయ పార్టీలు వై సి పి, తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులును కలిసి వినత పత్రాలు సమర్పిస్తామని తెలిపారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ సార్వత్ర ఎన్నికల్లో జనాభ దా మాసా ప్రకారంగా సీట్లు కేటాయిం చాలని కోరారు. వై సి పి,టిడిపి, జనసేన, భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీ తదితర పార్టీలు 13 అసెంబ్లీ స్థానాల, నాలుగు పార్లమెంటు స్థానాలు శ్రీకాకుళం విజయనగరం అనకాపల్లి,విశాఖపట్నం, కేటాయించాలని అన్ని రాజకీయ ప్రధాన పార్టీలు కోరుతామని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామన్నారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఆరు ఎమ్మెల్యే స్థానాలు కల్పించాలని, ఉత్తర ,దక్షిణ, గాజువాక, భీమునిపట్నం, పెందుర్తి, చోడవరం, మాడుగుల, నర్సీపట్నం, నియోజవర్గాలలో వెలమ సామాజ వర్గానికి కేటాయించాలన్నారు.విజయనగరం జిల్లాలో ఎస్ కోట, గజపతినగరం, బొబ్బిలినియోజవర్గాలు,శ్రీకాకుళం జిల్లాలో శ్రీకాకుళం పార్లమెంటు స్థానం, శ్రీకాకుళం, టెక్కలి, నరసన్నపేట నియోజవర్గాలను వెలమ సామాజిక వర్గానికి కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరుతున్నట్లు తెలిపారు..విజయనగరం జిల్లాను విభజించాక ఏర్పడిన పార్వతీపురం జిల్లాలో సాలూరు, కురుపం, పాలకొండ రిజర్వ్ అయ్యాయని ఈ నాలుగు నియోజక వర్గాల్లో 60 శాతం వెలమ జనాభా ఉందని, అందువల్ల ఆయా నియోజకవర్గాలలో జరిగిన నష్టానికి ఎమ్మెల్సీ, రాజ్యసభ, జిల్లా పరిషత్ చైర్మన్ వంటి పదవులు, నామినేటెడ్ పదవులు ఇవ్వాలని రాజకీయ పార్టీల అధినాయకులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వెలమ సామాజ వర్గాన్ని కి ప్రాధాన్యత ఇవ్వని ఎడల రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామన్నారు. అన్ని రాజకీయ పార్టీలకు వినతిపత్రం ఇవ్వాలంటే భారీగా కార్లు ర్యాలీతో వెళ్లి వెలమ వాణి వినిపించాలన్నారు.ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర జిల్లాలో భారీ ర్యాలీ, బహిరంగ సభలు నిర్వహించాలని నిర్ణయం తీసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలో ఉన్న వివిధ వెలమ సంక్షేమ సం ఘ అధ్యక్షులు, కార్యదర్శులు, ,గంట అప్పలనాయుడు, బండారు రామకృష్ణ, బొ మ్మినేని తిరుపతినాయుడు,గుణుపూర్ రామారావు, బొత్స వరప్ర సాద్, చలుమూ రు నాయుడు బాబు, సీర సత్యనారాయణ,, ధ, పెద్దింటి గుణకర్రా వు, తెంటూ కాశి నాయుడు,సిరికి పోతురాజు,రొంగలి వెంకట త్రినాధరావు, పోలా ప్రసాద్, సింగంపల్లి రామారావు, చొక్కకుల రామకృష్ణ,దొగ్గ దుర్గాప్రసాద్, మీడియా కన్వీన ర్ తమటపు కృష్ణమూర్తి నాయుడు, అల్లు శంకర్రావు, కింజారపు సూర్యనారా యణ, తదితర రాష్ట్ర వెలమ కుల సంక్షేమ

## పార్వతీపురం

### బాబూ ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటీలో

## ఇంటింటికీ కర పత్రాలు పంపిణీ



**మక్కువ, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** సాలూరు నియోజకవర్గ యంయల్యే అభ్యర్థిగా గుమ్మిడి సంధ్యారాణి పేరు ఖరారైన నేపథ్యంలో మొదటిసారిగా బాబూ ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న ఆమెకు మక్కువలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు ఎంతో ఆనందంతో పూలమాలలు వేసి హారతులతో స్వాగతించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం లోగల గొల్లవీది, రెల్లివీది, నక్కలవీది, బీసీ కాలనీ, హరిజనపేట, మెయిన్రోడ్లలో ఇంటింటికీ వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేస్తూ, జగన్ రెడ్డి ఈ పదవీ కాలంలో చేసిన అనేక అరాచకాలు, దురాగతాలును వివరిస్తూ ఇంటింటికీ వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వంలో అమలు చేయబోయే మ్యానిఫెస్టోలోని అంశాలను సంధ్యారాణి మక్కువలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను ఇచ్చి వివరించారు మహిళలు ఆమెను చూసి చాలా సంతోషంతో ఆమె చిన్నప్పటి విషయాలు నెమరువేసుకుంటూ, మన ఆడపడుచు అని ఆప్యా యంగా ఆదరించడం జరిగింది. మీకు అన్నివిధాలా సహకరిస్తామని అభిమా నంగా తెలియజేసారన్నారు. 'ప్రజల్లోకి...భవిష్యత్తుకు గ్యారెంటీ... మహాశ క్తి... పథకాలు" మహాశక్తి ఆడబిడ్డ నిధి:– 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ 1500 /– ఏడాదికి రూ 18 వేలు, 5 ఏళ్లకు రూ 90 వేలు, తల్లికి వందనం:– ప్రతి తల్లికి ఏడాదికి రూ 15 వేలు, పథకం:– ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఉచిత ప్రయాణం:– మహిళలకు ఉచిత ప్రయాణం, యువగళం:– 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు, యువగళం నిధి కింద నెలకు రూ 3000/–లు, అన్నదాత:– అన్నదాతకు ఏడాదికి రూ 20 వేలు, రాష్ట్రంలో ఇంటింటికి మంచినీరు, బిసిలకు రక్షణ చట్టం:– పూర్ టు రిచ్:– పేదలను సంపన్నులు చేస్తాం, ఆదాయం రెట్టింపు చేస్తాం., అని వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బోనెల విజయ్ చంద్ర గెలుపు తథ్యం

### జనసేన తరపున సంపూర్ణ సహకారం.. చందక అనిల్



**పార్వతీపురం, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** పార్వతిపురం నియోజకవర్గంనుండి టిడిపి జనసేన కూటమి అధిష్టానం తెలుగుదేశం పార్టీ తరపునుండి బోనెల విజయ్ చంద్ర ఎంపిక అందరికీ ఆమోద దాయకమని ఆయన గెలుపునకు విశ్రాంతి లేని కృషిచేసి పార్టీకి బహుమానంగా ఎమ్మెల్యేగా గెలిపించి అందిస్తామని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు చెందకు అనిల్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బోనాల విజయ్ చంద్రను జనసేన నాయకులు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా బోనాల విజయచంద్ర వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న ఎన్నికల్లో కూటమి పిలుపుమేరకు తన పట్ల అభిమానంతో ఎమ్మెల్యే గెలుపునకు పూర్తి సహకారం అందించాలని కోరారు. చందు అనిల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో నేటి నుండి ఎన్నికలు పూర్తయ్యేంతవరకు జనసేన తరపున ప్రతి కార్యకర్త బోనాల విజయ్ చంద్ర గెలుపుకు సాయిశక్తుల కృషి చేస్తామని అందులో దాపరికం లేని చిత్తశుద్ధితో ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

## త్రాగు నీరు సమస్య పరిస్కారంతో గిరిజన మహిళల్లో ఆనందాల వెల్లువ



**మక్కువ, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** కొంత కాలంగా త్రాగునీరు సమస్యతో బాధపడుతున్న నంద పంచాయతీలోగల గిరిజన గ్రామం పెద్ద ఊటగెడ్డ గ్రామంలో, గ్రామ సందర్శనలో భాగంగా సాలూరు నియోజకవర్గ సమన్వయకర్త గేదెల రిషీవర్ధన్ విషయాన్ని గ్రహించి తన స్వంత నిధులతో పాడైన ట్యాంకును ఆదివారం తమ బృందంతో వెళ్ళి, మరమ్మత్తులు చేయించి వారి సమస్యను తీర్చడంతో గ్రామస్థుల్లో ఆనంధాలు వెళ్ళివిరిసాయి. గ్రామ ప్రజలందరూ తమ గ్రామానికి త్రాగునీరు రావడంలేదని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఎవ్వరు స్పందించకపో వడంతో, మానవతా దృక్పథంతో వారి గోడును తన గోడుగా బావించి గ్రామానికి మంచినీరు సదుపాయం కల్పించాలని మంచి ఆలోచనతో సకాలంలో స్పందించి ఆదివారం నాడు తన సొంత నిధులతో బోరు బాగు చేయించి ట్యాంకర్ తెప్పించి బోరు ఉన్న ప్రదేశంలో అమర్చి కుళాయిల ద్వారా మంచినీటి సదుపాయం కల్పించారు. తమ గ్రామానికి మంచినీటి సదుపాయం కల్పించిన రిషివర్ధన్కి గ్రామ ప్రజలంతా కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మక్కువ మండల ఉపాధ్యక్షులు వెంపడాపు సుగుణేశ్వరావు, గొట్టాపు వెంకటేష్, బీసీ సెల్ కోఆర్డినేటర్ బోన్ పాపారావు, ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పై నాగూరులో ఇంటింటి ప్రచారం

### టిడిపి కన్వీనర్ మధుఆధ్వర్యంలో కార్యక్రమం



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్య మని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్కేన మధుసూదనరావుఅన్నారు. మండల పరిధిలోని నాగూరు గ్రామంలో క్లస్టర్ ఇన్చార్జిలతో కలిసి డోర్ టు డోర్ వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ గురించి వివరించారు. ఈసంద ర్భంగా మధుసూధనరావు మాట్లా డుతూ ఉపాధి అవకాశాలు లేదా నెలకు మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి అందజేయడం, అదేవిధంగా స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి పది హేను వేల రూపాయలు చెల్లించడం జరుగు తుందన్నారు. ప్రతి రైతుకు ఏటా20 వేల రూపా యలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగు తుందన్నారు. ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం తదితర కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేయడం జరిగిం దన్నారు. ఈకార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రావుపల్లిలో ఒకే ఆవుకు రెండు దూడలు జననం

### రెండు దూడలు జననంతో చూసేందుకు వెళ్లిన గ్రామస్తులు



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో శనివారం రాత్రి ఆవుకు రెండు దూడలు జన్మించాయి. దీంతో అధిక సంఖ్యలో చూసేందుకు తరలి వెళ్లారు.గ్రామానికి చెందిన నగిరెడ్డి శ్రీరాములు నాయుడు పెంపకం చేపడుతున్న ఆవు శనివారం రాత్రి రెండు దూడలకు జన్మనిచ్చిందని శ్రీరాములునాయుడు తెలిపారు. ఆవుకు రెండు దూడలు పుట్టడంతో రైతు శ్రీరాములు నాయుడు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఆవులకు రెండు దూడలు జననం అరుదుగా ఉంటుందని గరుగుబిల్లి ఏరియా పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి గణపతిరావు, మండల పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్‌లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి




**మెళియాపుట్టి, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** మండలంలో చొంపాపురం గ్రామం వద్ద ఆదివారం నాడు జరిగిన రోడ్డు ప్రమాదంలో చోంపాపురం గ్రామానికి చెందిన యవ్వారి ప్రసాద్(32) మృతి చెందాడు. మృతుడు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య దీపిక మూడు నెలల పాప ఉంది. కుటుంబానికి పోషించే పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. ప్రమాద సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై టి. రాజేష్ తెలిపారు.

# విశాఖ మ్యూజియంను సందర్శించిన జిల్లా కలెక్టర్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** మిలన్ 2024 సందర్భంగా ఇటీవల ఆధునికీకరణ పనులు పూర్తి చేసుకొని అందుబాటులోకి వచ్చిన విశాఖ మ్యూజియంను జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున జీవీఎంసీ కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మ జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ లతో కలిసి సందర్శించారు. పర్యాటకులను ఆకట్టుకునేలా సాగర తీరంలో ఇటీవల చేపట్టిన ప్రాజెక్టులలో భాగంగా విశాఖ మ్యూజియంను ఆధునికీరించిన సంగతి విధితమే. ఆదివారం ఉదయం బీచ్ రోడ్లో ఫ్లోటింగ్ బ్రిడ్జిని ప్రారంభించిన అనంతరం జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, జేసీ కె. మయూర్ అశోక్ లతో కలిసి మ్యూజియంను సందర్శించిన కలెక్టర్ లోపల పలుచోట్ల కలియ తిరిగారు. కళాకారులు తయారు చేసిన క్రాఫ్ట్స్, ఆర్ట్స్ను పరిశీలించారు. సంస్కృతీ సంప్రదాయాలకు అద్దంపట్టేలా తీర్చిదిద్దిన కళారూపాలను, విశాఖ అందాలతో కూడిన చిత్రాలను, ప్రాచీన శిల్పాకళా నైపుణ్యంతో కూడిన దేవతామూర్తుల విగ్రహాలను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. చారిత్రక విశేషాలతో కూడిన గ్రంథాలను, రికార్డులను చూశారు. మ్యూజియం ఆధునికీకరణలో భాగంగా చేపట్టిన చర్యల గురించి, నూతనంగా ఏర్పాటు చేసిన ఫోటోలు, కళారూపాల గురించి జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ.. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంటాక్ సభ్యుడు వి.ఎడ్వర్డ్ పాల్ విశాఖ చరిత్రకు సంబంధించిన వస్తువులు చిత్రాల గురించి



కలెక్టర్ కు వివరించారు. హెరిటేజ్, ఆర్కియాలజీ మ్యూజియం నందు పలుచోట్ల వస్తువులకు సంబంధించిన సమాచారాన్ని ప్రదర్శించమని మ్యూజియం క్యూరేటర్ వెంకటరమణ కు కలెక్టర్ సూచించారు. జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ మ్యూజియం నందు నిత్యం పరిశుభ్రత చర్యలు చేపట్టాలని మ్యూజియం క్యూరేటరకు సూచిస్తూ, భద్రత కొరకు సీసీ కెమెరాలను, ఫైర్ ఎక్స్టింగిషర్లను ఏర్పాటు చేయాలని జీవీఎంసీ ఉప కార్యనిర్వహణాధికారి సత్యనారాయణ రాజుకు



కమిషనర్ ఆదేశించారు. అనంతరం ఈరోజు అర్బన్ స్కెచెర్స్ కి సంబంధించిన వైజాగ్ స్కెచెర్స్ బృందం 20 మంది వరకు విశాఖ మ్యూజియం ఆవరణను చిత్రీకరించిన చిత్రాలను తిలకించి ప్రీతి సంగీత, పి.వి హనుమంతు బృంద సభ్యుల ను కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్, జాయింట్ కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్కియాలజీ మ్యూజియం అసిస్టెంట్ డైరెక్టర్ ఫల్గుణరావు తదితరులు పాల్గొన్నారు

## 53వార్డులో నూతన సామాజిక భవనం నిర్మాణంకు శంకుస్థాపన చేసిన - కె.కె రాజు



అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 25 మేజర్‌న్యూస్:విశాఖ ఉత్తర నియోజక వర్గం 53వార్డు నరేంద్రనగర్ వద్ద లి50 లక్షల రూపాయల వ్యయంతోలి రెండు అంతస్తులు నూతన సామాజిక భవనం నిర్మాణంకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమం 53వార్డు కార్పొరేటర్ బర్కత్ అలి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రత్నాకర్,పార్టీ మండల అద్యక్షులు కృష్ణారావు మాస్టర్, మండల కన్వీనర్ అమర్ రెడ్డి, హనుమంతు,షేఖ్ బాబ్జి,సదరం జ్ఞానేశ్,53వార్డు నాయకులు రామారావు,నబి,అన్సర్ వల్లి,గిరీష్, శాస్త్రి,బాలాజీ,సుజాత, జయలక్ష్మి,మంగ, జోష్ణ,చిన్న,మరియమ్మ,సంపత్,బాను,సభన, నగర్ పెద్దలు,నరేంద్ర నగర్ పెద్దలు,సచివాలయం కన్వీనర్లు,కార్యకర్తలు ,మహిళలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పలు దైవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్



పోలాకి మేజర్ న్యూస్ : మండలంలో కింజరాపువానిపేట గ్రామములో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట మహెూత్సవంలో భాగంగా ఉప ముఖ్య మంత్రి ధర్మాన కృష్ణ దాస్ రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇన్చార్జి ధర్మాన కృష్ణ చైతన్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం సుసరాము దుర్గమ్మ జాతరలో పాల్గొని దుర్గమ్మతల్లి ఆశీస్సులను పొందారు. ఈ కార్యక్రమానికి జిల్లా డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు ఎంపిపి ప్రతినిధి ముద్దాడ బైరాగి నాయుడు మార్కెట్ కమిటీ చైర్మన్ దుంపల భాస్కర్ రావు మండల పార్టీ అధ్యక్షులు కనితి కృష్ణారావు కోట అప్పారావు బీసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతాడ ఉమ కనితి సత్తిబాబు కె లక్ష్మణరావు ఆలయ కమిటీ నిర్వాహకులు సనపల అప్పలసూరి పాల్గొన్నారు.

## నేడు, జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహణ

**-నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి**
**-జీవీఎంసీ కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:**మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో డయల్ యువర్ మేయర్, జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం ఫిబ్రవరి 26 వ తేదీన (సోమవారం) ఉదయం 10.00 గంటల నుండి 11.00 గంటల వరకు డయల్ యువర్ మేయర్ కార్యక్రమం అనంతరం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం నిర్వహించబడుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మరియు జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో పారిశుధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజనీరింగ్ మొదలగు విభాగాలకు సంబంధించిన సమస్యలను నగర ప్రజలు స్వయంగా 1800 425 00009 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ ద్వారా నగర మేయర్ కు ఉదయం 10.00 గంటల నుండి 11.00 గంటల వరకు తెలియచేయవచ్చునని, ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరచుకోవచ్చునని నగర ప్రజలకు ఒక ప్రకటన ద్వారా వారు తెలిపారు

## 9 వ వార్డులో ఓటరు నమోదు కార్యక్రమం

**- వార్డు ఇన్‌చార్జ్ బుడుమూరి గోవింద్**



ఆరిలోవ, ఫిబ్రవరి 25 మేజర్‌న్యూస్ :జీవీఎంసీ,9 వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ సర్వీస్ రోడ్డులో విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు, వార్డు టిడిపి ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ వెరిఫికేషన్, ఓటర్ నమోదు, ఓటర్ షిప్టింగ్ లు చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, వార్డు టిడిపి ఇన్చార్జ్ బుడుమూరి గోవింద్, తూర్పునియోజకవర్గం ఐటీడీపి ఇంచార్జ్ బాదరు బాల రాజు, వార్డు ఉపాధ్యక్షులు మారుపిల్లి చిన్నారావు, కొన్న పకీర్, ఈశ్వరరావు, బట న రాంబాబు,కందుల దుర్గ,తేజ,మోహిని, బమ్మిడి మహేష్, 12 వ వార్డు అధ్యక్షులు గాడి సత్యం పాల్గొన్నారు.

## 3న నగరంలో ఘనంగా జరగనున్న ఘంటసాల ఐడియల్ గంధార్వ ఏపీ 2024



**విశాఖపట్నం, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:**అమరగాయకుడు, గానగాంధర్వుడు ఘంటసాల 50 వ వర్ధంతి వేడుకలు నగరంలో ఘంటసాల స్మారక పీఠం ఆధ్వర్యంలో వచ్చే నెల 3,4 తేదీలలో అత్యంత వేడుకగా జరగనున్నయని ఉత్తరాంధ్ర వ్యవస్థాపకులు'స్వరసమ్రాట్' డాక్టర్ టి.శరత్ చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ద్వారకానగర్ లో సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో పాల్గొని ఆయన మాట్లాడారు. తన స్వరం ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి గాంచిన ఘంటసాల 50వ వర్ధంతిపురస్కరించుకొని మార్చి 3,4 తేదీలలో డాబాగార్డెన్స్,అల్లూరి విజ్ఞాన కేంద్రం లో ఐడియల్ గంధర్వ ఏపీ 2024 పేరిట ఓ బృహత్తర కార్యక్రమం నిర్వహిస్తునట్టు తెలిపారు. ఈ సందర్భంగా పాడుతా తియ్యగా మాదిరిగా ఘంటసాల గ్లోబల్ ప్రాజెక్ట్ ద్వారా ఘంటసాల పాటల పోటీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో ఉత్తరాంధ్ర లో ఉన్న 9 నుంచి 80 సంవత్సరాల వయస్సు గల గాయని గాయకులు ఘంటసాల పాటల పోటీ నిర్వహించి, అర్హత పొందిన వారిని ఐడియల్ గంధర్వ కి ఎంపిక చెయ్యడం జరుగుతుందన్నారు. అనంతరం 4 వ తేదిన ఘంటసాల గ్లోబల్ ప్రాజెక్ట్ లోగో ఆవిష్కరణ కార్యక్రమం తో పాటు ఘంటసాల స్వరపోషకులు, గాయకుడు దాము గేదెల కు ఘంటసాల జీవన సాఫల్య పురస్కారం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా సినీ హీరో సుమన్, ప్రముఖ మిమిక్రి ఆర్టిస్ట్, సినీ నటుడు శివారెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటారన్నారు. దాము గేదెల మాట్లాడుతూ భవితరాలకు ఘంటసాల యొక్క గాన గంధర్వన్ని అందించెందుకు ఐడియల్ గంధర్వ కార్యక్రమం దోహతపడుతుందన్నారు. ఈ సమావేశం లో ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ మాధవికృష్ణ, శ్రీ మాతా మ్యూజిక్ అధినేత పల్లి నాగభూషణ్ రావు, తెలుగు దండు సూరి తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన కిడ్డీస్ ఎక్స్ పో



ఆరిలోవ, ఫిబ్రవరి 25 మేజర్‌న్యూస్ :జీవీఎంసీ 10వ వార్డు డైరీఫారం, ఆదర్శనగర్ లిటిల్ కిడ్డీస్ ప్లేస్కూల్ లో ఆదివారం జరిగిన కిడ్డీస్ఎక్స్ పో వీక్షకులను అబ్బురపరిచింది. ఎల్ కే జి, యు కె జీ పిల్లలు నేర్చుకున్న విజ్ఞాన అంశాలను వివిధ నమూనాల రూపంలో ప్రదర్శించడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. చిన్నారుల లోని సృజనాత్మక శక్తి, వాక్పటిమ వల్ల అవగాహన పెరిగి మరింత చురుకుగా ముందుకు వెళ్ళడానికి ఇలాంటి ప్రదర్శనలు ఉపయోగ పడతాయని తల్లిదండ్రులు అభిప్రాయం పడ్డారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు, నమూనాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి.

## టీడీపీ జనసేన ట్రైలర్ విడుదల చేస్తే ... వైసీపీ జీరోలు షాక్ తిన్నారు

**జనసేన నేత పీతల మూర్తి యాదవ్ కామెంట్స్**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:**సామాజిక న్యాయం..అన్ని వర్గాలకు న్యాయం చేశారు...వైసీపి చీఫ్ జగన్ చీప్ పాలిటిక్స్ చేస్తున్నారు...టిడిపి జనసేనలు ప్రజా సమక్షంలో 99 సీట్లు ప్రకటించారు...మరి పులి వెందుల పిల్లి సమన్వయ కర్తలు ప్రకటిస్తోంది...సమన్వయ కర్తలు అభ్యర్థులు కాదు కదా...నిజంగా దమ్ము ఉంటే నేరుగా అసెంబ్లీ అభ్యర్థి అని ప్రకటించాలి..అది మానేసి..నియోజక వర్గానికి సమన్వయ కర్త అంటున్నారు...పోనీ వాళ్ళు అభ్యర్థుల కాదు ముందు అంబటి అమర్ రోజా తెలుసుకోవాలి... జగన్ మోహన్ ని మీ టికెట్ ఎక్కడ అని అడగండి...టిడిపి జనసేన సగర్వంగా టికెట్ల ప్రకటించారు...అందుకే బిసి లుకు, ఎస్ సి లకు లకు..చివరికి వైసీపి వదిలేసిన క్షత్రియ కు 4 సీట్లు వైశ్యులకు 2 సీట్లు సామాజిక న్యాయంగా ఇచ్చారు...బిసి లు 20 , ఎస్ సి లు 20,కాపు 10,కమ్మ 21,రెడ్డి 17, క్షత్రియ 4,వైశ్యు లు 2 , వెలమ దొర 1...బ్రాహ్మణ 1 సీట్లు ఇచ్చారు...కోడి గుడ్డు మంత్రి అమర్ ఏదో మాట్లాడుతున్నారు...సైకిల్ కి పగిలిన గ్లాస్ కి గోల్డ్ రంగు వేసుకుని వస్తున్నారు అని చివరికి కండోమ్ ప్యాక్ లు మీద కూడా వైసీపి రంగులేసుకునే పార్టీ,ఆ పార్టీ లో మంత్రి కూడా మాట్లాడటమే...అమర్ ముందు వెళ్లి నీ సీట్ ఎక్కడో చెప్పు...అమర్ అంటారు నా తలరాత జగన్ రాస్తాడు అని..ఏపి ప్రజల తలరాత నాశనం చేసి..నిరుద్యోగం లో 24 స్థానం కి తీసుకొచ్చిన ఘనుడు...జగన్ మోహన్ రెడ్డి...ఐటీ మంత్రి ...విశాఖ లో ఐటీ హిల్ గుమ్మం ఎక్కని అమర్ కూడా స్టేట్ మెంట్లు ఎవ్వడం మన దురదృష్టం...మా ఊళ్ళో ఒక సామెత ఉంది ఇల్లు అలకనమ్మ ఊరంతా పండుగ చేస్తాను అని చెప్పినట్టు..వెళ్లి ముందు మీ సీట్ ఎక్కడ అని అడగండి...అప్పుడు జనదేన మీద టిడిపి మీద ఏడుపులు మొదలు పెట్టచ్చు....ఇక ఈ వైసీపి కి జనాలు ఓట్లు వెయ్యరని ముందే తెలిసిపోయింది... అందుకే జగన్ పార్టీ నాయకులకు డైరెక్ట్ గా నియోజక అభ్యర్థి కాకుండా సమ న్వయ కర్తలు పిలుస్తూ మోసం చేస్తున్నాడు...సరే ఇక ఈ పదవులు ఏంటో రోజు కో డిప్యూటీ రీజనల్ కో ఆర్డినేటర్ పదవులు ఇస్తునారు...ముందు వై వి సుబ్బారెడ్డి అన్నారు.తరవాత చిన్న శ్రీను రీజనల్ కోఆర్డినేటర్ గా...తరవాత గుడివాడ అమర్నాథ్..రీజనల్ కోఆర్డినేటర్ అన్నారు అసలు పార్టీ కి తీరు తెన్ను లేదు..

## అమృత ఆహారం పండించి ఆరోగ్యంగా జీవించండి

**జియ్యని శ్రీధర్, డిప్యూటీ మేయర్, జీవీఎంసీ**

– **విశాఖపట్నం, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** అమృత ఆహారం పండించి ఆరోగ్యంగా జీవించండి అని జి వి ఎం సి డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఉదయం సింహాచలం గోశాలలో (జైలు రోడ్డు లో) కూరగాయ మొక్కలకు అంట్లు కట్టె శిక్షణా కార్యక్రమం గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ దారుల సంఘం నిర్వహించింది. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ – కూరగాయ మొక్కలకు అంట్లు కట్టడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. అలాగే జీవామృతం, మట్టి, దేశీయ ఆవుల ఎరువు, కూరగాయ మొక్కల నారు పంపిణీ చేయడం చాలా అభినందనీయం అన్నారు. జివిఎంసి లో ఒక సమావేశం నిర్వహించి నగరవాసులు అందరితో మొక్కలు పెంచేందుకు ప్రోత్సాహం అందించడం జరుగుతుంది అని పేర్కొన్నారుసింహాచలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ రైతులకు చేయూత ఇవ్వడం ఒక పనిగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. దేవస్థానం లో ఉన్న ప్రకృతి ఆరోగ్య కేంద్రంను అందరూ సందర్శించి దాని వల్ల కలిగే ఉపయోగాలు తెలుసు కోవాలి అని కోరారుశాసనమండలి మాజీ సభ్యులు పివి మాధవ్ మాట్లాడుతూ రసాయన ఎరువులు రసాయన క్రిమి సంహారకాలు రసాయన కలుపు తీత మందులు లేకుండా ప్రకృతి ఆధారిత ఆహారమే ఆరోగ్య కరమైనదని వివరించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద కూరగాయలు ఆకుకూరలు పండ్లు పండించు కోవాలి అని కోరారు. గో ఆధారిత ప్రకృతి



వ్యవసాయం శ్రేయస్కరం అని వివరించారుఈ కార్యక్రమంలో ఆకుల చలపతిరావు, రావులపాలెం విజయరాజు, కర్రి రాంబాబు తదితరులు కూరగాయ మొక్కలు అంట్లు కట్టడం మీద శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారఈ కార్యక్రమంలో గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, కార్యదర్శి పాలెం నేచురల్స్ చెవ్వాకుల అశోక్, కోశాధికారి సాయిబాబు, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ దారుల సంఘం రాష్ట్ర ప్రతినిధి పి ఎల్ ఎన్ రాజు , అగ్రికల్చరల్ సైంటిస్ట్ అశోక్ కుమార్, సంస్థ ప్రతినిధులు , పోదీశ్వర్ పురోహిత్, గ్రీన్ క్లైమేట్ టీమ్ ఎన్ జి ఒ కార్యదర్శి జెవి రత్నం తదితరులు పాల్గొన్నారు

## అరసవిల్లి శ్రీ సూర్యనారాయణ దేవాలయంను దర్శించిన ప్రదీప్ నాయుడు , సిరిసహస్ర

విజయనగరం కలెక్టరేట్ ఫిబ్రవరి25(మేజర్ న్యూస్):శ్రీకాకుళం జిల్లా , అరసవిల్లి శ్రీ సూర్యనారాయణ దేవాలయం ను ఆదివారం ప్రదీప్ నాయుడు , సిరిసహస్ర (సిరమ్మ) దర్శించుకున్నారు . శ్రీ సూర్యనారాయణస్వామి వారికీ వస్త్రాలు , పసుపు, కుంకుమలు సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి సాదర స్వాగతం పలికి , వారి పేరు మీద ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను వారికీ అందించారు .

## ప్రశాంతంగా గ్రూప్2 పరీక్షలు



పద్మనాభం,ఫిబ్రవరి25,మేజర్ న్యూస్ : మండలంలో రెడ్డిపల్లి, పద్మనాభం గ్రామాలలో ఆదివారం జిల్లా ఉన్నత అధికారులు ఏర్పాటు చేసిన గ్రూప్ ౨2 పరీక్షలు గట్టి పోలీసుబందోబస్తు మధ్య ప్రశాంతంగా జరిగాయి. అయితే ఉదయం తొమ్మిది గంటలకే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. అయితే రెడ్డిపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ గ్రూప్2 పరీక్షా కేంద్రానికి కేటాయించిన 240మందికి 188 మంది అభ్యర్థులు హాజరుకాగా, పద్మనాభం గోస్తనీ విద్యాపీఠ్ కేంద్రంలో 216 మందికి 160 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షలు రాసే అభ్యర్థులు కార్లపైన రావడంతో అందరినీ ఆశ్చర్యానికి గరుచేసింది.

## తగరపువలస మణికంఠ స్వీట్స్ బ్యాకరి వద్ద కూలింగ్ చలివేంద్రం ఏర్పాటు



తగరపువలస ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ :తగరపువలస లో మణికంఠ స్వీట్స్ బ్యాకరి అధినేత ఆదిమూలపు నాగరాజు బ్రదర్స్ మరోసారి మానవత్వం చాటుకున్నారు. ప్రజలకు సేవా చెయ్యాలనే సంకల్పంతో జల ప్రసాదంను ఆదిమూలపు నాగరాజు, ఆదిమూలపు సత్యనారాయణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో నిత్య సేవకుడు వేంపాడ శ్రీనివాస్ రెడ్డి, జోగ వాసు, సుబ్బు పాలొగొన్నారు.

# ఉద్యమాల్లో జయ గోపాల్ పాత్ర మరువలేనిది

**మూఢ విశ్వాసాలపై నిరంతర పోరాటం**

**జయ గోపాల్ సంస్మరణ సభలో వక్తలు**

విశాఖపట్నం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ఉద్యమాల్లో జయ గోపాల్ ప్రభావం ఎంతో ఉందని, మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేశారని సిపిఐ రాష్ట్ర నాయకులు జేవి సత్యనారాయణమూర్తి అన్నారు. సాంఘిక ఉద్యమ కారుడు, ఆంధ్రా పెరియార్ డా.జయ గోపాల్ సంస్మరణ సభను ఆదివారం ఉదయం డాబా గార్డెన్స్, అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో భారత నాస్తిక సమాజం, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ నేతృత్వంలో నిర్వహించారు. సభలో ఆయన ప్రసంగిస్తూ తెలుగు నాట ముగ్గురు గోపాల్ లులో జయ గోపాల్ ఆనాడు సమాజాన్ని ప్రభావితం చేశారన్నారు. ఒకప్పుడు సామాజిక కార్యక్రమాలలో యువత ఉండేదని, నేడు అది కరువైందని విచారం వ్యక్తం చేశారు. ఆయన లేకపోయిన ఉద్యమం ఉందని, దానిని మరింతగా ముందుకు తీసుకుపోవాలన్నారు. జయ గోపాల్, తన కుటుంబ సభ్యులందరిని ఆ దిశగా తీసుకుని వెళ్లారని, దానిని ఉద్యమంలో ఉన్న వారు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తమిళనాడు, చెన్నై నుంచి విచ్చేసిన ద్రవిడ కజగం నేత వీరమణి కుమారుడు వి అంబురాజు ప్రసంగిస్తూ జయగోపాల్





సాంస్కృతిక సాంఘిక విప్లవకారుడని, తెలుగు రాష్ట్రాల్లోని యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఉద్యమం చేపట్టడమే కాకుండా తమిళనాడు కూడా ఆయన, ఆనాడు పెరియార్ తో కలిసి పని చేశారని గుర్తు చేశారు. విశాఖలోని బీచ్ రోడ్డులో పెరియార్ విగ్రహం ఏర్పాటుకు జయ గోపాల్ కృషి మరువలేనిదన్నారు. అన్ని వర్గాల ప్రజల సమస్యలపై ఆయన పనిచేయడం విశేషమన్నారు. జయ గోపాల్ దాదాపుగా 35 పుస్తకాలు రాశారని, అందులో ఏడు ఇంగ్లీషులో కూడా అనువాదం అయ్యాయని, ఇస్లాం మీద రాసిన ఇంగ్లీష్ పుస్తకం జర్మనీలో కూడా అనువాదమై బహుళ ప్రాచుర్యం పొందిందన్నారు. 1972లో చెన్నైలో జరిగిన సెక్యులర్ సదస్సులో జయ గోపాల్ ఉపన్యాసం ముఖ్యమంత్రి కరుణానిధిని కూడా ఆకట్టుకుందని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ ఎం వి ఎస్ శర్మ మాట్లాడుతూ అన్ని రకాల ఉద్యమాల్లో గోపాల్ ముందుండే వారన్నారు. తాత్విక చర్చల్లో భౌతికవాదం, భావవాదం పదాలను ఉపయోగిస్తారని, కాని నాస్తిక వాదం మత గ్రంథాలలోని వాటిని కూడా విజ్ఞానం ద్వారా నిరాకరిస్తుందన్నారు. ప్రపంచం మొత్తం సంక్షోభం ఎదుర్కొంటుందని, సంపద మొత్తం ఒక వద్ద పోగుపడి, పేదరికం పెరుగుతుందన్నారు. గతంలో కన్న మతతత్వ దొరణులు, మూఢనమ్మకాలు పెరిగిపోతున్నాయని, నాస్తికత్వం ఎంత అవసరమో తెలియజేస్తుందన్నారు. మత, కులతత్వంపై ప్రశ్నించే తత్వాన్ని యువతకు అలవర్చిన అవసరం ఉందన్నారు. జయ గోపాల్ చెప్పిన సాంస్కృతిక విప్లవం ఎంత అవసరమో నేటి పరిస్థితులు తెలియజేస్తున్నాయని, ఆ దిశగా ఉద్యమించడమే జయ గోపాల్ కి ఇచ్చే నివాళి అన్నారు. లీడర్ సంపాదకులు వి.వి. రమణమూర్తి మాట్లాడుతూ జయ గోపాల్ ప్రభావం చేసిన వారిలో తాను ఒకరినని, ఉదయం దినపత్రికలో పనిచేసినప్పుడు ఆయనతో అనుబంధాన్ని గుర్తు చేశారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు వాస్తవాలు తెలుసుకోవడానికి జయ గోపాల్ ని కలిసి, వార్త రాసే వారినన్నారు. ఆయన బహుముఖ భాష ప్రజ్ఞశాలి అని కొరియాడారు. ఆశయాల కోసం కటిక పేదరికం అనుభవించారన్నారని తెలిపారు. గాంధీ తీరుని వ్యతిరేకించిన పెరియార్ ఉద్యమాన్ని ఆదర్శంగా జయ గోపాల్ తీసుకున్నారన్నారు. పాలకులు ప్రజా సమస్యలను పక్కన పెట్టి ఆలయం నిర్మాణం చెప్పి పక్కదారి పట్టిస్తున్నారని, జయ గోపాల్ చెప్పిన నాస్తికత్వం నేడు ఎంత అవసరమో తెలియజేస్తుంది అన్నారు. స్టీల్ ప్లాంట్ భూముల నిర్వాసితులు ప్రస్తుతం పాచి పనులు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముదిపాక దళితుల భూముల సమస్య, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, రాజ్యాంగం పరిరక్షణ, తదితర వాటిపై చేసే వారంతా కలిసి ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. సభకు అధ్యక్షత వహించిన భానాస రాష్ట్ర అధ్యక్షులు టీ శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ థామ్సన్ స్ట్రీట్ లో కోపరేటివ్ స్టోర్ నుండి 1971లో జయ గోపాల్ తో తన ప్రస్థానం ప్రారంభించానన్నారు. భానాసను 72లో స్థాపించి, 52 ఏళ్ల లో అనేక ఉద్యమాలు చేశారన్నారు. విశాఖలో తొలిసారిగా పౌర హక్కులసంఘం ఏర్పాటు చేసినప్పుడు, కులం మతంతో పాటు హిందూ ఫాసిజం ప్రమాదం ముందు ఉంది అన్న పెరియార్ ఆలోచన విధానంతో బానసను జయ గోపాల్ స్థాపించారన్నారు. సామాజిక సాంఘిక విప్లవాలతో పాటు సాంస్కృతిక విప్లవం కూడా అవసరమని జయ గోపాల్ చెప్పిన విషయాన్ని నేడు ఆచరించాల్సిన అవసరం వచ్చిందన్నారు. మహిళా చేతన ప్రధాన కార్యదర్శి కత్తి పద్మ మాట్లాడుతూ టీచర్ ఫెడరేషన్, పౌర హక్కుల సంఘములో ఉన్నప్పుడు జయగోపాల్ తో పరిచయం ఏర్పడి, శిష్యురాలని చేసిందన్నారు. జయ గోపాల్ నిరాడంబరంగా జీవించారన్నారు. ఆ రోజుల్లో మహిళా ఉద్యమాల కార్యక్రమాలు చేపట్టినప్పుడు జయ గోపాల్, ఆయన సతీమణి శారదాను ఆహ్వానించే వారమని గుర్తు చేసుకున్నారు. మత్తం కులం నిర్మూలన అవసరమని అనాడే గోపాల్ చెప్పారని, వర్గ పోరాటంతో పాటు నేడు అది ఎంత అవసరమో తెలుస్తుందన్నారు. జయ గోపాల్ తమకు ఉన్న అనుబంధాన్ని దళిత సేన రాష్ట్ర నాయకులు పాల్తేటి పెంటారావు, చైతన్య మహిళా సమాఖ్య లలిత, న్యాయవాది గంట మోహన్ రావు గుర్తు చేసుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సాయి నరేందర్, జె రవి, డాక్టర్ ఎంవీఆర్ కృష్ణ, శరత్, పల్లేటి అప్పారావు, వై నూకరాజు, తదితరులు ప్రసంగించారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలుకండి



అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ :విశాఖ ఉత్తర నియోజకవర్గం 14వార్డు నార్త్ ఎక్సటెన్షన్, సీతమ్మదార తమిళభవన్ లో కళింగవైశ్య యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పొల్గొని రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసాద్,మధు,కార్యవర్గ సభ్యులు ప్రెసిడెంట్ తలాసు సాయి మోహన్,సెక్రటరీ భోగి ప్రవీణ్ కుమార్,అడ్వైజర్స్ భోగి గణేష్,దేవరశెట్టి గోవిందరావు,వైస్ ప్రెసిడెంట్ కిషోర్,సూరి సాయిరాం, పొట్నూరు సతీష్ బోయిన భగవాన్,రంజిత్ కుమార్ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ భవనం భూమి పూజా మహొత్సవములో పాల్గొన్న కెకె రాజు



అక్కయ్యపాలెం,ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ : ఎండాడలో జరిగిన "యాదవ భవనం భూమి పూజా మహొత్సవము" కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు,ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ వై.వి సుబ్బారెడ్డి ,రాష్ట్ర మంత్రి వర్యులు కారుమూరి నాగేశ్వరరావు ,నగర మేయర్ శ్రీమతి హరివెంకట కుమారి ,మాజీ మంత్రి వర్యులు అనిల్ కుమార్ యాదవ్,శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ,విశాఖ పార్లమెంట్ సభ్యులు శ సత్యనారాయణ ,విశాఖ పార్లమెంట్ ఇంచార్జ్ బొత్స ఝాన్సీ,పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు ,ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు,యాదవ పెద్దలు,ఇతర ప్రజా ప్రతినిధులతో కలసి పాల్గొన్న విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు

## బీజేపజీ పార్టీ రాష్ట్ర యలమంచిలిలో ప్రజా పోరు యాత్ర

### ఇన్‌చార్జి రాజాన సన్యాసి నాయుడు



అచ్యుతాపురం ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్..బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాలమేరకు యలమంచిలి నియోజకవర్గం లో అసెంబ్లీ కన్వీనర్ రాజన సన్యాసి నాయుడు పర్యవేక్షణలో ప్రజాపోరు యాత్ర ప్రోగ్రాం కన్వీనర్ అగ్గాల హనుమంతరావు ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు కారే రాముడు అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర మీడియా పానలిస్ట్, ప్రజాపోరు యాత్ర అనకాపల్లి జిల్లా కన్వీనర్ ఈర్లె శ్రీరామ మూర్తి ముఖ్య అధితిగా హాజరయ్యారు. ఈ ప్రజాపోరు యాత్ర ఈరోజు రాంబిల్లి మండలం లో జరిగింది . ఈరోజు రాంబిల్లి మండలంలో కొత్తపట్నం, వాడనర్సాపురం, గోవిందపాలెం, రాంబిల్లి ఊర్లలో ప్రజలతో మమేకమై ప్రచారం చేయడం జరిగింది. ముందుగా ఈర్లె శ్రీరామ మూర్తి ద్వారా బీజేపీ సమాచార ప్రతులు మరియు మోడీ క్యాలండర్ ఆవిష్కరణ చేసి కార్యక్రమం ప్రారంబించారు అయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం చాలా అభివృద్ధి చెందిందని అలాగే గ్రామీణ భారతానికి ఎక్కువ నిధులు ఇచ్చి పేద ప్రజల పాలిట ఒక వరం అయ్యాడని అలాగే ఉచిత కరొన టీకాలు, ఉచిత బియ్యం, సిసి రోడ్డులు, హైవే ఎక్స్ప్రెస్ లు, ఎల్ ఈ డి బల్బులు, రైతు భరోసా, పి ఎం అవాస్ యోజన ఇల్లులు, ఇంటింటికి కొళాయాలు లాంటి ఎన్నో సంక్షేమా పధకాలు ప్రవేశపెట్టారని తెలియజేసారు. జగన్ గవెర్నమెంట్ ఇచ్చిన హామీలు నెరవేర్చక కేంద్రం ఇస్తున్న పధకాలు కి స్టికెర్స్ వేసి తమవని చెప్పుకోవడం చలాన్ సిగ్గుమాలిన చర్య అని తెలియజేసారు. అలాగే అనకాపల్లి పార్లమెంట్ కన్వీనర్ బి వి ఎస్ వర్మ, యలమంచిలి అసెంబ్లీ కన్వీనర్ రాజన సన్యాసినాయుడు, ఏరపల్లి సోమేశ్, యలమంచిలి ప్రోగ్రాం కన్వీనర్ అగ్గాల హనుమంతరావు, ప్రోగ్రాం కొకన్వీనర్లు ధర్మాల గోవింద రెడ్డి, మళ్ళ కాళేశ్వరరావు, ఇబ్రహీం బాషా, జెవిస్ రాజు, నాగమంత్రి శ్రీను, ధర్మతేజ, నాయుడు బాబు, ఉమ్మిడి వెంకటేశ్వర్లు, అప్పలరాజు కొందండరావు, నాయుడు, కాశీ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

## వంగలపూడి అనిత సమక్షంలో టీడీపీలో పలువురు చేరిక



పాయకరావుపేట ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్:మడలంలోని వెంకటనగరం గ్రామానికి చెందిన సూరాడ శివయ్య,వంకా సూరిబాబు,సూరాడ శ్రీను, అరిజెళ్ళ శివ,పి.చంటి ఆదివారం వంగలపూడి అనిత సమక్షంలో టిడిపిలో చేరారు.వంగలపూడి అనిత వారికి టిడిపి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వంకా వెంకటరమణ, వంకా శివకుమార్,వంకా హరి,పార గాలి బాబు,గరికిన అప్పారావు,గరికిన శివ తదితర పాల్గొన్నారు.

## కొణతాలను మర్యాదపూర్వకంగా కలిసిన తోట నగేష్



పాయకరావుపేట ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ను జిల్లా గ్రంథాలయల సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.టిడిపి జనసేన పొత్తులో భాగంగా అనకాపల్లి అసెంబ్లీ సీటు కొణతాల రామకృష్ణకు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తోట నగేష్ శాలువ,పూల బొకేతో కొణతాల రామకృష్ణ ను ఘనంగా సత్కరించారు.

# మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలు పరిష్కారం కావాలి

**న్యాయవాదులు దీనిపై దృష్టి సారించాలి**

**సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.శ్రీనరసింహ సూచన**

**న్యాయవ్యవస్థపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు**

**న్యాయమూర్తులు తీర్పుల్లో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వుండాలి**

**రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్**

**జిల్లా కోర్టు కాంప్లెక్స్ భవన సముదాయానికి శంకుస్థాపన చేసిన న్యాయమూర్తులు**

**రూ.99.20 కోట్లతో కోర్టు భవనాల నిర్మాణం**



విజయనగరంబ్యూరోఫిబ్రవరి 25 :(మేజర్ న్యూస్)వివాదాల పరిష్కారం కోసం న్యాయస్థానాలను ఆశ్రయించిన వారు సంవత్సరాల తరబడి న్యాయం కోసం వేచిచూడాల్సిన అవసరం లేకుండా మధ్యవర్తిత్వం ద్వారా వాటిని పరిష్కరించేందుకు న్యాయవాదులు ప్రయత్నించాల్సి వుందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ అన్నారు. మారుతున్న పరిస్థితుల్లో మనదేశం ప్రపంచ లీడర్‌గా రూపొందుతోందని, దీనిని దృష్టిలో వుంచుకొని న్యాయవ్యవస్థలోనూ మార్పులు రావలసి వుందన్నారు. న్యాయం కోసం సుదీర్ఘకాలం పాటు వేచిచూడాల్సిన పరిస్థితుల్లో మార్పు రావాలన్నారు. మధ్యవర్తిత్వంపై దృష్టిపెట్టి వివాదాల పరిష్కారంలో మెళకువలను న్యాయవాదులు తెలుసుకోవాలన్నారు. అన్నదమ్ముల మధ్య ఏర్పడిన ఆస్తి వివాదం పరిష్కారం కావాలన్నా, భార్యాభర్తల మధ్య స్పర్ధలు ఏర్పడితే వారు విడిపోవాలనుకున్నా అటువంటి సమస్యల పరిష్కారం కూడా 20 ఏళ్లు అవసరమా అనేది ఆలోచించాల్సి వుందన్నారు.పాత జిల్లా కోర్టు ఆవరణలో నిర్మించనున్న జిల్లా కోర్టు కాంప్లెక్స్ నూతన భవన సముదాయానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనరసింహ ఆదివారం రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌తో కలసి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కోర్టు నూతన భవనాల నిర్మాణానికి రూ.99.20 కోట్లను మంజూరు చేసింది. 6.58 ఎకరాల విస్తీర్ణంలో సెల్లార్ కాకుండా ఆరు అంతస్థుల్లో ఆధునిక వసతులతో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో యీ భవనాలను నిర్మంచనున్నారుఈ సందర్భంగా ఏర్పాటన కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనరసింహ మాట్లాడుతూ కొత్తగా న్యాయవాద వృత్తిలోకి ప్రవేశిస్తున్న యువతీయువకులు జిల్లా కోర్టుల్లో తమ వృత్తిని ప్రారంభించేలా సీనియర్ న్యాయవాదులు వారిని ప్రోత్సహించాల్సి వుందన్నారు. విజయనగరంలో నూతన కోర్టు భవనాల ద్వారా మంచి వసతులు సమకూరనున్నాయని, వీటిని వినియోగించుకొని న్యాయవాదులు తమ వృత్తిలో సంతోషాన్ని పొందుతూ సమాజానికి సేవలు అందించాలన్నారు. ఈ ప్రాంతాన్ని గతంలో పరిపాలించిన వారు వేసిన విద్యా పునాదుల కారణంగా ఇక్కడి నుంచి ఎందరో కవులు, రచయితలు, విద్యావేత్తలు ఉద్భవించారని పేర్కొన్నారురాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రజలు న్యాయవ్యవస్థపై ఎన్నో ఆశలు కలిగి వున్నారని, వారి ఆశలు ఆకాంక్షలు నెరవేర్చేలా న్యాయమూర్తులు నిష్పక్షపాతంగా, స్వచ్ఛంగా, పారదర్శకంగా న్యాయవ్యవస్థను నిలపాల్సి వుందన్నారు. న్యాయస్థానంకు శంకుస్థాపన అంటే సాదాసీదా భవనానికి శంకుస్థాపన కాదని, న్యాయానికి ఒక కోవెల వంటిదని పేర్కొన్నారు. ఇక్కడ చేపడుతున్న కోర్టు భవనాల నిర్మాణం వీలైనంత త్వరగా పూర్తయ్యేలా చర్యలు చేపడతామని చెప్పారు. రాష్ట్రంలోని కోర్టుల్లో మౌళిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం రూ.186 కోట్లు కేటాయించి ఇందులో తొలివిడతగా రూ.45 కోట్లు విడుదల చేయగా, రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటుగా రూ.30 అందజేసిందని, మొత్తం రూ.75 కోట్లలో రూ.50 కోట్ల మేరకు పాత పనులకు బిల్లులు చెల్లించామన్నారు. మిగిలిన రూ.20 కోట్లను మార్చి నెలాఖరులోగా ఖర్చు చేయాల్సి వుందన్నారు.విజయనగరం ప్రాంత చారిత్రక వైభవాన్ని ప్రతిబింబించేలా ఇక్కడి న్యాయస్థానాల భవనాలకు ఆకృతులను రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రత్యేక శ్రద్ధతో రూపొందించారని రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు చెప్పారు. ఈ భవనాల నిర్మాణానికి నిధుల మంజూరుకోసం రాష్ట్ర అడ్వకేట్ జనరల్ ఎస్.శ్రీరాం సహా పలువురు న్యాయమూర్తులు తోడ్పాటు అందించారని చెప్పారురాష్ట్ర అడ్వొకేట్ జనరల్ ఎస్.శ్రీరాం మాట్లాడుతూ ఈ భవనాల నిర్మాణం సకాలంలో పూర్తయ్యేలా పూర్తి సహకారం అందిస్తామన్నారు. జిల్లా పోర్టుఫోలియో జడ్జి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, జిల్లా జడ్జి బి.సాయికళ్యాణ్ చక్రవర్తి, బార్ అసోసియేషన్ ప్రస్తుత అధ్యక్షుడు దామోదర్ రావు, మాజీ అధ్యక్షుడు కె.వి.ఎన్.తమ్మన్నశెట్టి, రాష్ట్ర బార్ కౌన్సిల్ అధ్యక్షుడు గంటా రామారావు తదితరులు మాట్లాడారు.జిల్లా పోలీసు సూపరింటెండెంట్ దీపిక పాటిల్ మాట్లాడుతూ న్యాయాధికారుల సహకారంతో చిన్నపిల్లలపై అత్యాచారాలకు సంబంధించిన పోక్సో కేసులు త్వరితంగా పరిష్కరించి నిందితులకు శిక్ష పడేలా చేయగలుగుతున్నట్టు చెప్పారు. జిల్లా కోర్టు భవనాలను రెండేళ్ల వ్యవధిలో నిర్మాణం పూర్తిచేసేలా జిల్లా యంత్రాంగం ద్వారా సహకారం అందిస్తామని జిల్లాకలెక్టర్ ఎస్.నాగలక్ష్మి చెప్పారు.ఈ సందర్భంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనరసింహ దంపతులను, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, హైకోర్టు న్యాయమూర్తులను జిల్లా కోర్టు న్యాయవాదులు, న్యాయాధికారులు, కోర్టు సిబ్బంది ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, రోడ్లు భవనాలశాఖ పర్యవేక్షక ఇంజనీర్ విజయరత్నం, ఇ.పి.డి.సి.ఎల్. ఎస్.ఇ. లక్ష్మణరావు, రోడ్లు భవనాలశాఖ ఇ.ఇ. వెంకటరమణ, డి.ఇ. శ్రీనివాస్, ఇ.పి.డి.సి.ఎల్. ఇ.ఇ. హరి తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా గ్రూప్-2 రాతపరీక్ష

### పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జె.సి. కార్తీక్

### పరీక్షకు 83.57 శాతం మంది అభ్యర్థుల హాజరు



విజయనగరం బ్యూరో ఫిబ్రవరి 25(మేజర్ న్యూస్):జిల్లా వ్యాప్తంగా 80 కేంద్రాల్లో ఆదివారం గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకోసం ఏ.పి.పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాతపరీక్ష ప్రశాంతంగా పూర్తయ్యింది. జిల్లా కేంద్రంలోని పలు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు జరిగిన తీరును జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ తనిఖీ చేశారు. సత్య ఇంజనీరింగ్ కళాశాల, గాయత్రీ కళాశాల, ఆర్.కె.డిగ్రీ కళాశాల తదితర విద్యా సంస్థల్లో జాయింట్ కలెక్టర్ తనిఖీలు చేపట్టారు. జిల్లాలో యీ పరీక్షలకు మొత్తం 25,181 మంది అభ్యర్థులు హాజరు కావలసి వుండగా, 21,043 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరైనట్టు జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.డి.అనిత వెల్లడించారు. 83.57 శాతం మంది అభ్యర్థులు రాతపరీక్షకు హాజరయ్యారని, 4,138 మంది గైర్హాజరైనట్టు పేర్కొన్నారు. నగరంలోని గాయత్రీ హైస్కూల్ పరీక్ష కేంద్రంలో 94.58 శాతం అత్యధిక హాజరు నమోదుకాగా, గుర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 61.46శాతం అత్యల్ప హాజరు నమోదయ్యింది. జిల్లాలో ఎక్కడా ఎలాంటి సంఘటనలకు తావులేకుండా రాతపరీక్ష ప్రశాంతంగా ముగిసిందని డి.ఆర్.ఓ. తెలిపారు

## పల్స్ పోలియో విజయవంతం చెయ్యండి: వైద్యధికారి గోపాలకృష్ణ



కొత్తవలస, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:మండలంలోని వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో వైద్యాధికారి డా " గోపాలకృష్ణ ఆధ్వర్యంలో మార్చ్ 3 మొదటి ఆదివారం జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమము పై బూత్ లెవెల్ సిబ్బంది ఎమ్. ఎల్. హెచ్. పి.,ఏ. ఎన్. ఎమ్, ఆశ వర్కర్స్, అంగన్వాడీ వర్కర్స్ కి శిక్షణా కార్యక్రమం ఇవ్వడం జరిగినట్లు ఎమ్. పి. హెచ్. ఈ. ఓ. నరసింహారావు తెలిపారు. పీహెచ్ సి పరిధిలో 19 బూతుల్లో అప్పుడే పుట్టిన పిల్లలు నుండి 5 సంత్సరాలు పిల్లలు కి 1710 మందికి పోలియో చుక్కలు వేస్తామని తెలిపారు.4,5, తే దీ లలో 38 టీమ్స్ ఇంటింటికి తిరిగి మార్కింగ్ చేసి మిస్డ్ చిల్డ్రన్స్ కి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. వాక్సిన్ వి. వి. ఎమ్. %జజఎ% పట్ల తీసుకోవలసిన తీసుకోవలసిన జాగ్రత్తల పై అంగన్వాడీ, %ూచీవీం%,కి %మీూవ% లకు, ఆశ కార్యకర్తలు కి ఆరోగ్య సిబ్బందికి ఈ శిక్షణా కార్యక్రమమును వైద్యాధికారి ఇవ్వటం జరిగినది.ఏ ఒక్క పిల్లడు మిస్ అవకుండా అందరికి పోలియో చుక్కలు వేసి విజయవంతం చేయాలనీ తెలిపారు.ఈ కార్యక్రమములో ఈ. ఓ. నరసింహారావు, పి. హెచ్. ఎన్. జగదాంబ, హెచ్. వి. పద్మావతి, హెచ్. ఎస్. ఈశ్వరరావు, ఫార్మసిస్ట్ ఆశ జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు,, ఏ. ఎన్. ఎమ్స్, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

# వైసిపి విముక్తి ఆంధ్ర ప్రదేశ్ జనసేన లక్ష్యం



గజపతినగరం ఫిబ్రవరి 25(మేజర్ న్యూస్):జనసేన పార్టీ గజపతినగరం నియోజకవర్గ సమన్వయకర్త ల్రీశ్రీ మర్రాపు సురేష్ ఆదివారం పార్టీ కార్యాలయం నియోజకవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులకు కార్యకర్తలకు , వీరమహిళలకు, జనసైనికులకు,మెగా అభిమానులకు మన పార్టీ నిర్ణయాన్ని గౌరవించి, ప్రకటించే స్థానాల కంటే,పవన్ కళ్యాణ్ గారు గురిపెట్టిన లక్ష్యాన్ని చూడాలి,వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా మనం పని చేయాలి అని నాయకులకి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు డా.రవికుమార్ మిడతాన,వీరమహిళ దుర్గ,గజపతినగరం నాయకులు కలిగి పండు,శ్రీను,లక్ష్మణ, రాంబాబు,ఏర్ని నాయడు, బాలు,ఆదినారాయణ,అప్పారావు,బాలకృష్ణ,గౌరీ నాయడు,మహేష్,ే వామ సుందర్,ప్రశాంత్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## స్వచ్ఛంద సేవా సంస్థలు సమాజ మనుగడకి మూల స్తంభాలు



విజయనగరం టౌన్, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:స్వచ్ఛంద సేవా సంస్థలు సమాజ మనుగడకి మూల స్తంభాలు అని రోటరీ అంతర్జాతీయ జిల్లా 3020 గవర్నర్ ఎలెక్ట్ డాక్టర్ మళ్ల వెంకటేశ్వర రావు అన్నారమానవత విజయనగరం ఆద్వర్యం లో రాష్ట్ర విస్తరణ మరియు అభివృద్ధి కమిటీ చైర్మన్ సాగిరాజు జానకిరామ రాజు తో కలిసి శాంతిరథం మరియు ఫ్రీజర్ బాక్స్ లని సమాజానికి అందించే కార్యక్రమం లో ముఖ్య అతిది గా పాల్గొని ప్రసంగించారు స్థానికి క్షత్రియ కళ్యాణమండపం లో జరిగిన మానవత కార్యక్రమం లో శాంతిరథం ఫ్రీజర్ బాక్స్ లను రిబ్బన్ కత్తిరించి సమాజానికి అందించారు జానకిరామ రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో 112 వ శాఖ గా విజయనగరం ముందుకి రావటం ఆనంద దాయకం అని అన్నారు పేదవారి ఇళ్లలో చనిపోయిన వారి మృత దేహాలను శ్మశానికి తరలించటానికి ఉచితం గా శాంతి రథం మరియు ఫ్రీజర్ బాక్స్ లను మానవత అందిస్తుందని తెలిపారు అంతేకాకుండా పేదలకి విద్యా వైద్య సహాయం పర్యావరణ పరిరక్షణ సంతాపం తెలియచేసే ఆత్మీయ సహకారం విద్యార్థులకి కెరీర్ గైడెన్స్ వంటి ఎన్నో సహాయ కార్యక్రమాలు చేస్తుందని తెలిపారు ముఖ్య అతిది డాక్టర్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ మానవత స్వచ్ఛంద సంస్థ విజయనగరం ప్రారంభించటం ఎంతో సంతోషమని రోటరీ మరియు మానవత సంయుక్తం గా కార్యాచరణ చేస్తామని తెలిపారు శాంతి రథం అందించిన సీఎంఆర్ సంస్థల అధినేత మావూరి వెంకటరమణ షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ వారికి ధన్యవాదములు తెలియజేసారుఅధ్యక్ష కార్యదర్శులు సూర్యలక్ష్మి రాదిక రాణి చైర్మన్ కె ఆర్ కె రాజు కన్వీనర్ త్యాడ ప్రసాద్ పట్నాయక్ సాగి శివాజీ రాజు రెయ్యి శంకర్ రెడ్డి బోనీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## చిక్కాల రామారావును ఘనంగా సన్మానించిన పాలపర్తి సతీష్



పాయకరావుపేట ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్.జిల్లా వైఎస్ఆర్సిపి టియుసి కార్యదర్శిగా నియమితులైన పాలపర్తి సతీష్ ఆదివారం ఉమ్మడి విశాఖ జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మరియు వైకాపా మండల అధ్యక్షుడు చిక్కాల రామారావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పాలపర్తి సతీష్,చిక్కాలను పూలదండలు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పన్నీరు పాపారావు,కోడా కోటేశ్వరరావు, మేడిశెట్టి రామ గోవిందు,గూటూరు వెంకటేశ్వరరావు, యజ్జల అన్నవరం,కుంద్రపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీపిటి ఓ



విజయనగరం టౌన్, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:విజయనగరం జిల్లా ఆర్టిసి డిపో పరిసర ప్రాంతాల ప్రయాణికుల కోసం సోమవారం డయల్ యువర్ డి. పి. టి. ఓ. కార్యక్రమాన్ని మధ్యాహ్నం నాలుగు గంటల నుంచి ఐదు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి . సి. హెచ్. అప్పలనారాయణ నేడు ఒక ప్రకటనలో తెలిపారు . జిల్లా పరిధిలో గల ప్రయాణికులందరూ ఎటువంటి సమస్యలున్నా ఫోన్ 9959225604 ద్వారా తెలిపి నివృత్తి చేసుకోవాలని ఆయన కోరారు.

## కరెంట్ షాక్ కు గురైన జూనియర్ లైన్ మెన్ కు తీవ్ర గాయాలు



మద్రిపాలెం,ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్: కరెంట్ షాక్ తగిలి తీవ్ర గాయాలపాలైన జూనియర్ లైన్ మెన్ ఘటన కంచరపాలెం లో చోటుచేసుకుంది. వివరాల్లోకివెళితే. విశాఖ లోని చిన్నపాలేం ముస్లిమాబాధ్ కు చెందిన 27 సంవత్సరాల సయ్యద్ అలీ విద్యుత్ శాఖలో జూనియర్ లైన్ మెన్ గా పని చేస్తున్నాడు. విధులలో భాగంగా కరెంట్ స్తంభం పై కరెంట్ పని చేస్తుండగా విద్యుత్ షాక్ కు గురై కరెంట్ స్తంభం పై నుండి ఒక్కసారి గా క్రింద పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే స్థానికులు, విద్యుత్ శాఖ సిబ్బంది జూనియర్ లైన్ మెన్ సయ్యద్ అలీ ని ఆస్పత్రికి తరలించారు. అరిలోవలోని పినకిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సయ్యద్ అలీ పరిస్థితి విషమంగా ఉన్నాట్లు వైద్యులు తెలిపారు.

## ఆకట్టుకున్న పరదేశమ్మ వారి అమలం పూజ



రావికమతం ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్: మండలంలో మట్టవాసిపాలెం గ్రామంలో ఆదివారం నిర్వహించిన గ్రామ దేవత పరదేశి అమ్మవారి అమల పూజ గ్రామస్థులను విశేషంగా ఆకట్టుకుంది. ఈనెల 27 మంగళవారం అమ్మవారి వార్షిక మహొత్సవం పురస్కరించుకొని అమ్మవారి మాలధారణ కర్తలు అమల పూజలు ఏర్పాటు చేశారు. అర్చకులు వాణి శర్మ మాల దారణ కర్తలచే పూజలు చేయించారు. అనంతరం అమ్మవారిని స్తుతిస్తూ ఆలపించిన భక్తి పాటలు కు మహిళలు, భక్తులు తన్మయత్నం లో మునిగిపోయారు.

## అశోక్ గజపతి రాజు ను మర్యాద పూర్వకంగా కలిసిన లోకం మాధవి



విజయనగరం కలెక్టరేట్ ఫిబ్రవరి25(మేజర్ న్యూస్): 2024 సార్వత్రిక ఎన్నికలలో ఉమ్మడి విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గం జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీమతి లోకం మాధవి ఎంపికైన సందర్భంగా మాజీ కేంద్రమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ పొలిటికల్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు ను ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. అశోక్ బంగ్లాలో అశోక్ గజపతి రాజు కుమార్తె శ అతిథి విజయలక్ష్మి గజపతిరాజు తమ స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం అందించిన లోకం మాధవి.



భోగాపురం ఫిబ్రవరి 25(మేజర్ న్యూస్): మండలంలోని, చొడుపిల్లి పేట గ్రామంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించడంతో ఇల్లు దగ్ధమై 20 లక్షల ఆస్తినష్టం జరగడంతో, విషయం తెలుసుకున్న జనసేన-తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి శ్రీమతి లోకం మాధవి సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని బాధితులను పరామర్శించారు. నిత్యవసర వస్తువులు అందజేసి ఆర్థిక సహాయం చేశారు. అలానే బాధితులకు భవిష్యత్తులో అండగా ఉంటామని తెలిపారు..ఈ కార్యక్రమంలో ముక్కం పంచాయతీ నాయకులు మైలపల్లి అనిల్ కిరణ్,బడి జీకే, బడే అనిల్ , వందనాలు రమణ పల్లా రాంబాబు పల్లంట్ల జగదీష్ పాల్గొన్నారు

# నేడు బొబ్బిలిలో జాబ్ మేళా



**బాడంగి, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మండల మహిళా సమాఖ్య ఆఫీస్ లో సోమవారం ఉదయం 10 గంటల కు బొబ్బిలి, బాడంగి మరియు రామ భద్ర పురం మండలము ల పరిది లో గల నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ తో కూడిన ఉద్యోగ అవకాశాలు నిమిత్తము జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు బాడంగి వైయస్సార్ కెపి ఎపిఎం పక్కి భాగ్యలక్ష్మి అన్నారు ఆదివారం ఆమె సూర్య ప్రతినిధి తో మాట్లాడుతూ డి డి యు జి కె వై- సీడ్ ఏపీ ఆధ్వర్యంలో ప్రొడక్షన్ కెమిస్ట్ సేల్స్ సూపర్వైజర్ మరియు విశ్వసముద్ర సెంచూరియన్ యూనివర్సిటీ విజయన గరం నందు సైట్ సూపర్వైజర్ శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఎంపికైన అభ్యర్థులకు మూడు నుండి నాలుగు నెలల పాటు ఉచిత శిక్షణ మరియు వసతి ఇచ్చి శిక్షణ అనంతరం శిక్షణకు సంబంధిత ప్రముఖ ఫార్మా కంపెనీలో ఉద్యోగం కల్పించడం జరుగుతుందని ఆమె తెలిపారు పై కోర్స్ ల తో పాటు హెూటల్ మేనేజ్మెంట్ మరియు జూనియర్ స్టోర్ కీపర్ ఉద్యోగ అవకాశాలు కలవు అని 18 నుండి 27 సంవత్సరాలు లోపు వయస్సు గల యువకులు బీఎస్సీ కెమిస్ట్రీ మరియు బిఎస్సి( బి జెడ్ సి) పాస్ లేదా ఫెయిల్ అయిన అర్హత గల ఆసక్తి కలిగినటువంటి వారంతా తమ బయోడేటా తో కూడిన అన్ని సర్టిఫికెట్ల తో రావాలని అని ఆమె తెలిపారు.

# అయ్యన్నపాత్రుడును కలిసిన పడాల వీరభద్రరావు



**గొలుగొండ, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి చింతకా యల అయ్యన్నపాత్రుడుకు తెలుగు దేశం పార్టీ నర్సీపట్నం శాసనసభ స్థానాన్ని కేటాయిం చడం పట్ల జాతీ య అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం అయ్యన్న స్వగృ హానికి వెళ్లి అభినందించారు. ఈ సం దర్భంగా పడాల వీరభద్ర రావు మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గంలో అల్లూ రి చారిత్రక ప్రాంతాలు ఉన్నాయన్నారు. కృష్ణదేవిపేటలో అల్లూరి, గాం గంటం దొర సమాధులు ఉన్న అల్లూరి స్మారక పార్కు, నర్సీపట్నంలో నర్సీపట్నం-చింతప ల్లి ఘాట్ రోడ్లో అల్లూరి సేనలకు, బ్రిటిష్ సేనలకు జరిగిన భీకర యుద్ధంలో హతులైన బ్రిటీష్ సేనానులు కవర్టు, హైటర్ల సమాధులు అల్లూరి చరిత్రలో సాక్షిభూతంగా నిలిచాయన్నారు. వాటిని పరిరక్షించడంలో, అభివృద్ధి పరచడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైం దన్నా రు. కృష్ణదేవిపేట అల్లూరి స్మారక పార్కు ప్రహరీ గోడ కూలిపోయిందని, లోపల కట్టడాలు శిధిలావస్థకు చేరుకుంటున్నాయని, పైపులైన్లు దెబ్బతిని పర్యాటకులు గుక్కెడు మంచినీళ్లు త్రాగడానికి కూడా ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందని, ఒకసారి 66 లక్షలు, మరొకసారి 50 లక్షల రూపాయలు మంజూ రు చేసామని సాక్షాత్తు డిప్యూటీ సీఎం ప్రకటించి ఏడాది దాటిన ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదని పడాల ఆరోపించారు. కవర్టు, హైటర్ల సమాధుల స్థలాన్ని అధికార పార్టీకి చెందిన వారే ఆక్రమించడానికి ప్రయత్నించారని, మీడియాలో ప్రచారం జరగడం, స్థానిక ప్రజల అడ్డుకోవడం వల్ల ఆక్రమణలకు గురికాకుండా ఆగిందన్నారు. అయ్యన్నపాత్రు డుకు అల్లూరి సీతారామరాజుపై గౌరవం, భక్తి ఉందని, అల్లూరి చరిత్రపై అవగా హన ఉందని, గతంలో ఆయన మంత్రిగా ఉన్నప్పుడు నర్సీపట్నం కవర్టు, హైటర్ల సమాధులు ఉన్న స్థలాన్ని పరిరక్షించడం, ఆయన హయాంలోనే ఆ స్థలం అభివఅ ద్ధి నిమిత్తం పురావస్తు శాఖకు అప్పగించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అయ్యన్నపాత్రుడు ఎన్నికైతే నర్సీపట్నం నియోజకవర్గం పరిధిలో ఉన్న కృష్ణదే విపేట అల్లూరి పార్కు, నర్సీపట్నం సమాధులు ఉన్న స్థలం అభివృద్ధి చెందుతుం దని, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన కూటమి అధికారానికి వస్తే అయ్య న్నపాత్రుడు మంత్రి కాగలరని పడాల వీరభద్రరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

# 27న అరకులోయకు నారా భువనేశ్వరి రాక



**అరకులోయ, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:** ఈనెల 27వ తేదీ మంగళ వారం అరకులోయకు తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి నారా. చంద్రబాబు నాయుడు సతీమణి నారా. భువనేశ్వరి విచ్చేస్తు న్నట్టు తెలుగుదేశం పార్టీ సీనియర్ గిరిజన నాయకుడు, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి. దాసుబాబు తెలిపారు. అరకులోయ మండల కేంద్రంలో గల పెదలబుడు మేజర్ పంచాయతీ కార్యాల యంలో ఆయన దినపత్రిక విలేకరులతో ఆదివారం మాట్లాడుతూ టిడిపి సెంట్ర ల్ ప్రెసిడెంట్, ఎక్స్ చీఫ్ మినిస్టర్ ఎన్. చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఆమె గిరిజన ప్రాంతంలో పర్యటిస్తున్నారన్నారు. ఈనెల 27వ తేదీ మంగళవారం రాత్రి అరకులోయలో బస చేసే ఆమె మరుసటి రోజు అనగా 28వ తేదీ బుధవారం చంద్రబాబునాయుడు జైలుకు వెళ్లిన సమయంలో మనస్థాపానికి గురై ఆవేదనతో మృతిచెందిన గిరిజన కుటుంబాన్ని పరామర్శిస్తారని ఆయన చెప్పారు. అరకులోయ మండలం, మాదల పంచాయతీ, ముసిరిగుడ గ్రామానికి చెందిన ఎస్.బస్సు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక ప్రాణాలు కోల్పో యిన నేపథ్యంలో టిడిపి కార్యకర్త కుటుంబానికి ఆమె ధైర్యం చెపుతారన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించడంతోపాటు ధైర్యం చెప్పి ఆర్థిక సాయం చేయనున్నారని ఆయన తెలిపారు. మృతుడు ఎస్.బస్సు కుటుంబానికి నారా భువ నేశ్వరి మూడు లక్షల రూపాయల చెక్కును అందజేస్తారన్నారు. తమ పార్టీ అధినేత చంద్రబాబు అర్ధాంగి అరకు లోయలో పర్యటిస్తున్న నేపథ్యంలో అవసరమైన ఏర్పా ట్లు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య భువనేశ్వరి అరకులోయలో విడిది చేయనున్నారన్నారు. ముసిరిగుడ గ్రామ పర్యటన అనంతరం నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా పాడేరు మండలం, చింతల వీధి పంచాయతీకి చెందిన అడారిమెట్ట వద్ద తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న బహిరంగ సభలో ఆమె పాల్గొంటారని ఆయన చెప్పారు. అదేవిధంగా జి మాడుగుల మండలం లో చంద్రబాబు అక్రమ అరెస్టు నేపథ్యం లో మరణించిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను కూడా నారా.భువనేశ్వరి పరామర్శిస్తారని ఆయన తెలిపారు. ఈ మేరకు నారా.భువనేశ్వరి పర్యటనను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఆయన విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిగా సివేరి. దొన్నుదొరను ప్రకటించడం హర్షణీయ మన్నారు. టిడిపి, జనసేన కూటమిలో భాగంగా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కొత్త అభ్యర్థిగా దొన్నుదొర పేరును తొలి జాబితాలో విడుదల చేయడం శుభ పరిణా మమని పెట్టెలి. దాసుబాబు పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో పెదలబుడు ఎంపీటీసీ ఎల్బి. భీమరాజు, టిడిపి నాయకులు పాడిచందు, దామోదర్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరు ఆఫీస్ వద్ద సర్పంచ్‌ల ధర్నా

**పరవాడ, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** పంచాయతీరాజ్ ఛాంబర్ మరియు సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో 26వ తారీకు సోమవారం అనకాపల్లి లో కలెక్ట ర్ కార్యాలయం వద్ద సర్పంచుల ధర్నా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీరా జ్ చాంబార్ ఉపాధ్యక్షులు చింతకాయల ముత్యాలు, జిల్లా సంఘం అధ్యక్షులు ముత్యా లం పాలెం సర్పంచ్ చింతకాయల సుజాత లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపా రు. ఈ సందర్భంగా వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పంచాయతీ రాజ్ చాంబర్ మరియు సర్పంచుల సంఘం అధ్యక్షులు వై.వి.బి రాజేంద్రప్రసాద్, వాన పల్లి లక్ష్మీ ముత్యాలరావుల పిలుపు మేరకు గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధనే లక్ష్యంగా 73, 74 రాజ్యాంగ సవరణలోని ఆర్టికల్ 243 11వ షెడ్యూల్లో పేర్కొన్న 29 అంశాలలోని నిధులు, విధులు ,అధికారాలను స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులైన సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎంపీపీ మరియు జిల్లా పరిషత్ చైర్మన్ లకు బదలాయించి గ్రామపంచాయతీ ,మండల పరిషత్తులు ,జిల్లా పరిషత్తులను బలోపేతం చేయాలని అదేవిధంగా సర్పంచులు 16 డిమాండ్లను తక్షణమే పరిష్క రించాలనీ డిమాండ్ తో ధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు . ధర్నా , నిరసన దీక్షలో రాజకీయాలకతీతంగా ఉమ్మడి జిల్లాలో సర్పంచులు, ఎంపీటీసీలు సమస్య లు మావి కావు మమ్మల్ని నమ్మి మాకు ఓటేసిన మూడున్నర కోట్ల గ్రామీణ ప్రజల వి అని రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా ధర్నా కార్యక్రమాన్ని విజయ వంతం చేసి నిధులు విధులు అధికారాల భాగస్వాములు పిలుపు నిచ్చారు.

## మార్చి 31 వరకు ఉచిత

# రెటీనా స్క్రీనింగ్ పరీక్షలు

### ప్రకటించిన వాసన్ ఐకేర్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** వచ్చేనెల 31వరకు రామ్ నగర్ లో పునప్రారంభమైన వాసన్ ఐకేర్‌లో డయాబెటిస్ రోగులకు ఉచిత రెటీనా స్క్రీనింగ్ టెస్ట్ లు నిర్వహించనున్నట్టు ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. సంస్థ ఆవరణలో ఆదివారం మీడియాతో మాట్లాడుతూ ఢిల్లీలోని ఎయిమ్స్ లో శిక్షణ పొందిన ఆప్తమాలజీ వైద్యుల పర్యవేక్షణలో వాసన్ లో చికిత్స ఉంటుం దన్నారు. తాజాగా తాము అడ్వాన్స్ డ్ క్యూ లాసిక్ అనే వైద్య పరికరాన్ని ప్రవేశ పెట్టమన్నారు. పీపీటీ సాంకేతికతతో కార్నియాపై లేజర్ కిరణాల సాయంతో రోగి ఇబ్బందులు తెలుసుకోవడం ఈ పరికరం ప్రత్యేకత అన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఏఎంసీ అసోసియేట్ ప్రొఫెసర్ పీజే శ్రీనివాస్ మాట్లాడుతూ ఇక్కడి వైద్యులు చికిత్స మాత్రమే కాకుండా రీసెర్చ్ కూడా చేస్తారన్నారు. 15ఏళ్ల క్రితం విశాఖలో ఈ సంస్థ సేవలు ప్రారంభి0చగా అంతర్జాతీయ స్థాయిలో సేవలుంటాయన్నారు. అతి తక్కువ ధరలకే చికిత్స అంధించే వాసన్ ఐకేర్ క్యూ లాసిక్ యంత్రం ద్వారా మెరుగైన చికిత్స అందిస్తారని అభిలాషించారు. చీఫ్ కార్నియా డాక్టర్ రావుకుమార్ మాట్లా డుతూ ఉయ్ ఆర్ హియర్ టూ కేర్ ఫర్ యూ అన్నది తమ నినాదామన్నారు. చీఫ్ రెటీనా సర్జన్ డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ రెటీనా ప్రముఖ్యతపై ప్రజల్లో చైతన్యం కలిగించాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ పిల్లల్లో 70శాతం నేత్ర సంబంధిత వ్యాధులు తలెత్తుతున్నాయన్నారు. తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. డాక్టర్ భారత్ మాట్లాడుతూ క్యూ లాసిక్ అంటే ఫ్రీఫ్రమ్ గ్లాసెస్ అన్నారు. భారత్ లో డయాబెటిస్ ఎక్కువగా ఉంటోందని, ఏడాదికోసారి రెటీనా పరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు. కార్యక్రమంలో వాసన్ ఐకేర్ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రూప్ 2 పరీక్షలకు

# భారీగా అభ్యర్థులు గైర్హాజర్

### 600మంది అభ్యర్థులకు 243మంది గైర్హాజర్



**కొత్తూరు, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండల ప్రధాన కేంద్రంలో గ్రూప్ 2పరీక్షలు కోసం రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 300మంది, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో 300మంది అభ్యర్థులను కేటాయించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రం లో 300 మంది అభ్యర్థులకు 267 మంది అభ్యర్థులు హాజరు కాగా, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రానికి 300 మంది అభ్యర్థులకు 167 మంది అభ్యర్థులు మాత్రమే పరీక్షలకు హాజరయ్యారు. ఈ రెండు కేంద్రాలలో 600 మంది అభ్యర్థులకు 243 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రానికి లైజన్ ఆఫీసర్ గా తహసీల్దార్ యం వి వి ప్రసాద్, వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కేంద్రానికి యం పి డి ఓ తివిక్రమ్ లైజన్ ఆఫీసర్ గా వ్యవహారించారు.

# దివ్యాంగుల సేవా సంఘం సభ్యుల విహారయాత్ర



**ఆరిలోవ, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 12వ వార్డు, తోటగరువుకు చెందిన దివ్యాంగుల సేవా సంఘం సభ్యులు ఆదివారం అనకాపల్లి విహారయా త్రకు వెళ్లారు. ముందుగా నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం అమ్మవారి గుడి దగ్గర కొబ్బరి తోటలో ఉల్లాసంగా గడిపారు. దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షుడు ఒమ్మి రామరాజు ఆధ్వర్యంలో విహార యాత్రలో పాల్గొన్న సభ్యులందరూ ఆటపాటలతో ఆహ్లాదంగా గడిపారు. వీరభద్రం ,వేటూరి శ్రీనివా సరావు, మురళి, భుజంగరావు, గురుమూర్తి ,మోహన్, నరసింహారావు, భాగ్యలక్ష్మి, జితేంద్ర, శ్రీను,రఘునాథ్ పండ,నాగేంద్ర తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రామరాజు మాట్లాడుతూ ఇటువంటి విహారయాత్రల వల్ల తమలో స్నేహబంధం మరింత బలపడుతొందన్నారు. సభ్యులందరూ కలిసిమెలిసి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్నామన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం : ఆశయ



**చీపురుపల్లి, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరమని ఆశయ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రెడ్డి రమణ అన్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు నిర్వహించా లన్నారు. చీపురుపల్లి బ్లాక్ స్థాయి క్రీడా పోటీలను మండలంలోని పుర్రేయవలస గ్రామంలో పాఠశాల క్రీడా మైదానంలో ఆశయ యూత్ అసోషియేషన్, జిల్లా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమణ మాట్లాడుతూ యువతకు చదువుతో పాటు క్రీడలు చా లా అవసరమని క్రీడలు ద్వారా మానసిక ధృడత్వం వస్తుందన్నారు. యువత క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. వాలీబాల్, రన్నింగ్ పోటీలు నిర్వహించగా క్రీడాకారులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోట ీల్లో వాలీబాల్ లో విజేతగా పుర్రేయవలస, ద్వితీయ స్థానంలో చీపురుపల్లి టీమ్ లు విజయం సాధించాయి. గెలుపొందిన జట్లకు ఆశయ సంస్థ అధ్యక్షులు రమ ణ, పీడి కంది సత్యనారాయణ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ యు హరి, క్రీడా కారులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా : పలువురికి గాయాలు



**గొలుగొండ, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం జోగుంపే ట జంక్షన్ వద్ద ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. నర్సీపట్నం నుండి కృష్ణదేవిపేట వైపు వెళ్తున్న ఆటో జో గుంపేట జంక్షన్ వద్దకు వచ్చేసరికి ఒక్కసారిగా బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నర్సింగబిల్లి గ్రామానికి చెందిన కొరుప్రోలు రమణమ్మ అనే మహిళ తీవ్రంగా గాయపడింది. అలాగే ఆటోలో ఉన్న మిగతా వారికి స్వల్ప గాయలయ్యాయి. దీంతో వీరిని స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.

## 27న మాడుగుల మోదకొండమ్మ

# తీర్థ మహోత్సవంకు ఏర్పాట్లు



**వి మాడుగుల, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** ఈ నెల 27న శ్రీమోదకొం డమ్మ తీర్థ మహోత్సవం జరగనుందని ఆలయ చైర్మన్ పుప్పాల అప్పలరాజు తెలిపారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. మంగళవా రం ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు ఏర్పాటు చేశామ న్నారు. మధ్యాహ్నం తీర్థంలో నేలవేషాలు, చిటికెల భజనలు, చిడతల భజనలతో పాటు ఎడ్ల బండ్ల పరుగు పందాలు, గుర్రపు పందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాత్రికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## పల్స్ పోలియో విజయవంతం చెయ్యండి

### వైద్యధికారి గోపాలకృష్ణ



**కొత్తవలస, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** మండలంలోని వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో వైద్యాధికారి డా " గోపాలకృష్ణ ఆధ్వర్యంలో మార్చ్ 3 మొదటి ఆదివారం జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమము పై బూత్ లెవెల్ సిబ్బంది ఎమ్. ఎల్. హెచ్. పి.,ఏ. ఎన్. ఎమ్, ఆశ వర్కర్స్, అంగన్వాడీ వర్కర్స్ కి శిక్షణా కార్యక్రమం ఇవ్వడం జరిగినట్లు ఎమ్. పి. హెచ్. ఈ. ఓ. నరసింహారావు తెలిపా రు. పీహెచ్ సి పరిధిలో 19 బూతుల్లో అప్పుడే పుట్టిన పిల్లలు నుండి 5 సంవత్స రాలు పిల్లలు కి 1710 మందికి పోలియో చుక్కలు వేస్తామని తెలిపారు.4,5, తే దీ లలో 38 టీమ్స్ ఇంటింటికి తిరిగి మార్కింగ్ చేసి మిస్డ్ చిల్డ్రన్స్ కి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. వాక్సిన్ వి. వి. ఎమ్. పట్ల తీసుకోవలసిన తీసుకోవ లసిన జాగ్రత్తల పై అంగన్వాడీకి ఆశ కార్యకర్తలు కి ఆరోగ్య సిబ్బందికి ఈ శిక్షణా కార్యక్రమమును వైద్యాధికారి ఇవ్వటం జరిగినది.ఏ ఒక్క పిల్లడు మిస్ అవకుండా అందరికి పోలియో చుక్కలు వేసి విజయవంతం చేయాలనీ తెలిపారు.ఈ కార్యక్రమములో ఈ. ఓ. నరసిం హారావు, పి. హెచ్. ఎన్. జగదాంబ, హెచ్. వి. పద్మావతి, హెచ్. ఎస్. ఈశ్వరరా వు, ఫార్మసిస్ట్ ఆశ జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు,, ఏ. ఎన్. ఎమ్స్, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక



**మాకవరపాలెం, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1994-95లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం ఆదివారం కోలా కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకనికొకరు అప్యాయంగా పలకరించుకుంటూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం అలనాటి జ్ఞాపకాలను నివృత్తి చేసుకున్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు.

## గ్రూప్ 2 పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ



**మాకవరపాలెం, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** ఆదివారం మాకవరపాలెం మండలం తామరం ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న గ్రూప్-2 పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ కెవి.మురలీకృష్ణ సందర్శించారు. ఈ కేంద్రాన్ని ఎస్పీ పరిశీలించి నర్సీపట్నం డీఎస్పీ వెంకటరామయ్య సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ సీఐ హరి, స్థానిక ఎస్సై రామకృష్ణారావు పాల్గొన్నారు.

## పూర్తిగా పూడుకు పోయి కనిపించని గొర్రెల శ్రీరాములు ఎడమ ప్రధాన కాల్వ!

**వంగర, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** మద్దువలస గొర్రెల శ్రీరాములు నాయుడు ప్రాజెక్టు ఎడమ కాల్వ పూర్తిగా నిర్వీర్యం అయినట్లు కనిపిస్తుంది.ఇదికాల్వా, మెరక గుడ్డా అన్న చందంగా తయారైంది.మొత్తం ఎడమ ప్రధాన కాల్వకు గత కొన్నేళ్ళుగా ఎటువంటి పూడిక తీత పనులు మద్దువలస అదికారులు గతకొన్నేళ్లుగా పూర్తిగాపట్టించుకోవటంలేదన్న ఆరోపణలున్నాయి.కాల్వ నిండాగడ్డీ, మొక్కలు, చెత్తాచెదారంతో పూర్తిగా నీరు కూడా వెళ్లలేనిదుస్థితిలో కాల్వ ఆకారం కోల్పోయిం ది. ఇలా కాల్వ తయారు కావటానికి కాల్వ నిర్మాణ సమయంలో నాటి ఇంజనీరిం గ్ అధికారులు నిర్లక్ష్యం కారణంగా, కాల్వను ఎత్తుపల్లాలుగా నిర్మించటం వల్లనే ఈ ఎడమ. ప్రధాన కాల్వకు పట్టిన గ్రహణంగా చెప్పకతప్పదు.దీనివల్ల ఆయకట్టు పంటపొ లాలకు నీరు సకాలంలో,సక్రమంగా సాగునీరు అందక రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.మద్దువలస ఎడమ ప్రధానకాల్వ సుమారుగా ఐదుకిలోమీటర్ల పొడవున ఉన్నటువంటి ఈ ప్రధాన కాల్వఅంతా పూర్తిగా గడ్డి,చెత్తా చెదారంతో నిండిపోయింది.ఇందులో ఒక్కమగ్గూరు బౌండరీ వరకూ కాల్వ గలఆయకట్టు పంట పొలాలకు కొంత మేర సాగు నీరు అందటానికి కాల్వపూడుకను తొలగిస్తే అవకాశం ఉంటుందే తప్ప,ఓనెఅగ్రహారం, సంగాం గ్రామాలకు సంబందించిన పంట భూములకు కాల్వనుండి నీరు సకాలంలో చేరటంలేదని ఆయకట్టు రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దీనికిప్రధాన కారణం కాల్వ కిలోమీటరువరకూ పూర్తిగా లోతుగా నిర్మించటం వళ్ళను,అంతే కాకుండా కొంత వరకూ కాల్వలోపలఎత్తుపల్లా లుగా ఉండటం వల్ల,ఈ కాల్వలో నిత్యం నీరు నిల్వ ఉండటం వల్ల మొత్తం కాల్వమొక్కలు, గడ్డి,చెత్తాచెదారంతో పూర్తిగా నిత్యం నిండిపోవడంతో నీరు కాల్వ కింద నున్నటువంటిఈ రెండు గ్రామాల ఆయకట్టు భూములకు సకాలంలో అందటం లేదని ఆయకట్టు రైతులు ఆ వేదన వ్యక్తం చేస్తున్నారు.అదే కాల్వ నిర్మాణం సమయం సక్రమంగా నిర్మాణపనులు చేసి ఉంటే ఇపుడు రైతులకు నీటి బాధలు తప్పేవని,ఇలా నిర్మాణంవల్ల ను,అంతే కాకుండా ప్రధాన కాల్వ పడుక తొలగింపు, కాల్వలో



ఎత్తుపల్లాలు లేకుండా చూడాలని, ఆ విధంగా పనులు చేపడితే రైతులకు సాగు నీరు కష్టాలు తొలగుతాయని, ఎడమ ప్రధాన కాల్వ ఆయకట్టు మగ్గూరురెండు గ్రామాల, ఓనే అగ్రహారం,సంగాం గ్రామాలకు చెందిన సుమారుగా1500 ఎకరా ల ఆయకట్టు రైతులుతెలిపారు.సంబంధిత అధికారులు కల్పించుకొని కాల్వల్లో పూడిక పనులుచేపట్టి రైతులకు టువంటి ఇబ్బందులు లేకుండా చూడాల నినాలు గు గ్రామాల ఆయకట్టు రైతులు కోరుతున్నారు. లేనిఎడల రైతులకు సాగు నీటి కష్టాలు తొలగవని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మద్దు వలస అధికారులు రైతుల కోసం ఏం చేస్తారన్నది చూడవలసిందే మరి. కాల్వ ఉండి కూడా పంటను పండించుకోవడానికి పూర్తిస్థాయిలో ఉపయోగపడక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నట్లు రైతన్నలు లబో దిబో అంటున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, సంబంధించిన అధికారులు కల్పించుకొని పూర్తిస్థాయిలో పంటలకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అనకాపల్లిలో అసమ్మతి సెగ

### - టీడీపి క్యాడర్ పీలా వెంటే
### - నల్ల బ్యాడ్జీలతో హాజరైన తెలుగు తమ్ముళ్లు

**అనకాపల్లి, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** అనకాపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన పార్టీల కూటమిలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థిగా కొణతాల రామకృష్ణ పేరును ప్రకటించడం తెలుగు తమ్ముళ్లు ససేమీరా ఒప్పుకోవటం లేదు. ఆదివారం అనకాపల్లి పీలా గోవింద్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలుగు తమ్ముళ్లు అందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి రెండవరోజు నిరసన తెలిపారు. అలాగే కసింకోటలో కూడా టీడీపి క్యాడర్ నల్ల బ్యాడ్జీలతో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా తెలుగు తమ్ముళ్లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల్లో ఐదేళ్లుగా కష్టపడిన ముఖ్య నాయకులను పక్కన పెట్టి కొత్తగా పార్టీలో చేరిన వారికి సీటును ఏ ప్రాతిపదికన ఇచ్చారో చెప్పాలని మండి పడ్డారు. పీలా గోవింద్ ఖచ్చితంగా గెలిచే వ్యక్తి అని, అనకాపల్లి, కశింకోట మండలాల్లో తిరుగులేని నాయకుడని అన్నారు.



నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన నాయకుడని, టీడీపి అంటే పీలా గోవింద్ సత్యనారాయణ అని అన్నారు. గెలుపు కోసమే అయితే అధిష్టానం కూటమిలో భాగంగా టీడీపి నుంచి పీలా గోవింద సత్యనారాయణ కు ఎమ్మెల్యే సీటు ఇవ్వాలని అందరం కలిసికట్టుగా గెలిపించి చూపిస్తామంటూ నినాదాలు చేశారు. ఈ సమావేశంలో మండల పార్టీ నాయకులు, గ్రామ టీడీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.